అమృతాంజనము
నొప్పులకు దివ్యామృతము

ఆంధ్రపత్రిక

వై.వి.ఆర్.గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనుశాలనీయదు తలబాధలను నివారించును

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 66 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 6-6-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి సమైక్య కృషి అవసరం

ఆంధ్రలో మరిమూడుచోట్ల మంత్రసానులకు శిక్షణ

కరీంనగర్, కడప, చిత్తూరులలో ఏర్పాటు: రు 45 వేలు కేంద్రవిరాళం

న్యూఢిల్లీ, జూన్ 4: కరీంనగరం, కడప, చిత్తూరులలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా సహాయ నర్సులు, మంత్రసానుల శిక్షణ గరపే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ పథకాన్ని అమలుచేయడానికి మొదటి వాయిదాగా కేంద్రం రు 45 వేలు విరాళంగా మంజూరు చేసింది.

1958-59 లో ఈపథకాన్ని అమలు చేస్తారు. ఇందుకు మొదటి వాయిదా గా ఒక్కొక్క శిక్షణా కేంద్రానికి రు 15 వేలవంతున మొత్తం రు 45 వేలను కేంద్రం మంజూరు చేసింది.

ద్వితీయ ప్రణాళికలోని అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఆరోగ్యశాఖ సిబ్బందికోసం కేంద్రం సాయపడుతూ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపే నివేదికలను పరిశీలించి, ఈ పథకాన్ని 1958-59 లో అవసరమైనచోట్ల కేంద్రం మంజూరు చేస్తుంది.

ఆహార ధాన్యాలమీద అప్పులు

రిజర్వు బ్యాంకు మినహాయింపు

బొంబాయి, జూన్ 4: సహకార విక్రయసంఘాలకు, ఉత్పత్తిసంఘాలకు ఆహార ధాన్యాలమీద షెడ్యూల్డు బ్యాంకులు ఇచ్చే అప్పులను కంట్రోలు నుండి మినహాయించాలని రిజర్వు బ్యాంకు నిశ్చయించారు. ఆహార ధాన్యాలమీద ఇచ్చే అప్పులు ప్రస్తుతం 1957 డిసెంబరు 11 న తేదీన జారీచేసిన వుత్తర్వులనుపరించి జరుగుతున్నాయి.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

క్రమ శిక్షణకు భంగం రాకుండా పరిశీలకులు

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 5: "ఉమ్మడి నియోజకవర్గాల దృష్ట్యా ఒక నియోజకవర్గంలోని అభ్యర్థుల మధ్య సహకారం, సయోధ్యత అత్యవసరం; సహకారం, సయోధ్యత పెంపొందించుకొని కలసికట్టుగా ఓటర్లను కలుసుకోవాలి. ఫలానా అభ్యర్థులకు ఫలానా ఓటర్లు తమ ఓట్లు వెయ్యాలనిగానీ, ఫలానా ప్రాంతం ఫలానా అభ్యర్థికనిగానీ కేటాయించడం సాధ్యంకాదు. మొదటి ఓట్లేకాక మిగతా ఓట్లనుకూడా కాంగ్రెసు అభ్యర్థులకే కాంగ్రెసు ఓటర్లందరూ ఇచ్చేట్టు కృషిచెయ్యడం అత్యవసరం." అని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

తెలంగాణా ప్రాంత శాసనసభ్యులూ పార్లమెంటు సభ్యులూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులూ స్థానిక సంస్థల నియోజక వర్గాలనుంచి రాష్ట్ర ఎన్నికసభకు పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థుల సమావేశం మంగళవారం జరిగింది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఆ సమావేశంలో శ్రీ రంగారెడ్డి పైవిధంగా చెప్పారు. ఇంకా ఇట్లన్నారు: "వోట్లలో చాలా మందికి ఇప్పటికీ వోటింగుపద్ధతి కొత్తది కనుక వోటు వేసే పద్ధతి వోటరుకు వివరంగా తెలియచెప్పు వలసినదిగా కాంగ్రెసు అభ్యర్థులకు జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులకూ సలహా చెబుతున్నాను. వోట్లకు సహాయపడేందుకు వోటింగు కేంద్రానికి ఒకరిద్దరు చొప్పున కాంగ్రెసు కార్యకర్తలను ఏర్పాటుచేసే బాగుంటుంది.

కొంతిమంది కాంగ్రెసు వాదులే కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారనే ఆరోపణల సంగతిని ప్రస్తావించి అటువంటి పనులు మానవలసినదిగా జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులకూ శాసన సభ్యులకూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. వెంటనే కఠిన చర్యలు తీసుకోడానికి వీలుగా అటువంటి సందర్భాలను కనిపెట్టమంటే "పరిశీలకులను" పంపిస్తున్నానని కూడా శ్రీ రంగారెడ్డి చెప్పారు.

కరీంనగరంజిల్లా వ్యవహారాల నివేదికలను విని, అజిల్లాలో ఇద్దరూ కలిసి పర్యటించి వ్యవహారాలను చక్కపెట్టవలసినదిగా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు, శాసన సభ్యుడు శ్రీ డి. హనుమంతరావు గారలకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు సలహా చెప్పారు.

తెలంగాణా ఉత్తర ప్రాంత నియోజక వర్గాల వ్యవహారాల పరిశీలనకు నీటిపారుదల సౌకర్యాలూ, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. నరసింహారావు గారలతో ఒక సంఘాన్ని, దక్షిణ తెలంగాణా నియోజకవర్గాల వ్యవహారాల పరిశీలనకు ప్రణాళికలశాఖమంత్రి శ్రీ బల్లూరిబసవరాజు, ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిగారలతో సభ్యులుగా ఒక సంఘాన్నీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నియమించారు. ఆయా జిల్లాల వ్యవహారాలను పరిశీలించేప్పుడు ఆయా జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులను మూడవ సభ్యుడుగా ఈ సంఘాలలోకి తీసుకుంటారు. ఈ రెండు సంఘాలూ తెలంగాణా ఉత్తర, దక్షిణ నియోజక వర్గాలలో పర్యటించి, స్థానిక సంస్థల నియోజకవర్గాలకు సంబంధించిన వ్యవహారాలన్నింటినీ పరిశీలిస్తారనికూడా శ్రీ రంగారెడ్డి చెప్పారు.

రాయలసీమ ప్రాంత శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల సమావేశం జరిగిన తరువాతి ఇటువంటి సంఘాలను ఆంధ్ర ప్రాంతానికి కూడా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నియమించే అవకాశం కనిపిస్తోంది.

సింహళంలో విషమ పరిస్థితి

ప్రభుత్వచర్యకు పార్లమెంటు ఆమోదం

కొలంబో, జూన్ 5: సింహళంలో తమిళులు-సింహళీయుల మధ్య కొట్లాటలను అణచివేయటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను పార్లమెంటు స్థూలంగా ఆమోదించింది.

నిన్నరాత్రి జరిగిన రహస్య సమావేశంలో అనేకమంది సభ్యులు పాలనా రక్షణ పునరుద్ధరణకు కృషిచేసేందుకు అఖిలపక్ష సమావేశం జరపాలని సూచించారు.

నేపాల్ రాజు మాస్కోకు రాక

లండన్, జూన్ 4: నేపాల్ రాజు మహేంద్ర, రాణి లక్ష్మీదేవి నేడు మాస్కో చేరారని మాస్కో రేడియో ప్రకటించింది. వీరు రష్యాలో మూడు వారాలపాటు పర్యటిస్తారు.

సోవియట్ యూనియన్ శాలు కొంతి దూరం ముందుగా వెళ్ళి, శ్రీ మహేంద్ర దంపతులను తోడ్కొని వచ్చాయి.

జయప్రకాష్ లండన్‌కు రాక

లండన్, జూన్ 4: యూరప్ పర్యటన చేసిన శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు లండన్ చేరారు. విమానాశ్రయంలో కార్మికపక్ష పార్లమెంటుసభ్యులు రెజినాల్డ్ సోరెన్సన్, కెన్నెత్ యాంగర్ భారత హైకమీషనర్ కార్యాలయ ప్రతినిధులు స్వాగతం ఇచ్చారు.

ఇక్కడ ఒక నెలరోజులవరకూ ఉంటానని శ్రీ జయప్రకాశ్ తెలిపారు ప్రధాని శ్రీ మాక్మిలన్‌నుకూడా కలిసికొంటానని భావిస్తున్నానని, బహుశా ఇప్పుడు తమకేమీ అధికారహోదా లేదనీ, తమ పర్యటన కేవలం అనధికారమైనదనీకూడా ఆయన అన్నారు.

భారత జెట్ విమానానికి అగ్నిప్రమాదం

అంబాలా, జూన్ 5: భారత వైమానిక దళానికి చెందిన జెట్ విమానానికి ఆకాశంలో ఉండగా నిన్న నిప్పంటుకొంది. బహుశా, దీనిని ముజఫ్ఫాబాదు రెవెన్యూ స్టేషన్‌కు సమీపంలోని పొలాలలో దింపివేశారు. ఈ విమానంలోని పైలట్ ఆఫీసరు శ్రీ ఆర్. గుప్తా ఈ ప్రమాదం విషయాన్ని ముజఫ్ఫాబాద్ రైలుస్టేషన్‌నుండి విమానశాఖ అధిపతులకు తెలియజేశారు.

పఠాన్‌కోట్, జగధరిల మధ్య ఈ విమానం ఎగురుతుండగా నిన్న ఉదయం 11 గంటలకు నిప్పు అంటుకొన్నట్లు తెలిసింది.

ఈ సంఘటన జరిగిన చోటికి సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఖన్నా వెళ్ళి వచ్చారు. నిప్పంటుకొన్న కొంతిసేపటి వరకూ ఈ విమానం గాలిలో నేగుందనీ, దీనిని బలవంతంగా దింపివేయడంలో చోదకుడు మంచి నైపుణ్యం చూపాడనీ ఆయన అన్నారు.

వర్ణభేదం: పెళ్ళిళ్లలో గిరాకీ

నెహ్రూ చమత్కృతి

న్యూఢిల్లీ, జూన్ 4: భారతదేశంలో వర్ణ విభేదం వున్నదంటూ సాగుతున్న ప్రచారంలో కొంత అతిశయోక్తి వున్నప్పటికీన్నీ, అసలు ఆ భేదం అంటూ లేక పోలేదని శ్రీ నెహ్రూ నేడు ఒప్పుకున్నారు.

అంతేగాక ఈ వర్ణ విభేదంవల్ల పెళ్ళిళ్ల మార్కెట్టు మహా గిరాకీ వుంటున్నదనికూడా తాను వింటున్నట్లు ఆయన తెలియజేశారు.

ఈమధ్య ఒక బొంబాయి పత్రిక దేశంలో వర్ణవిభేదం వున్నదని, వలసికారీ రాలుగల వారికు ఉద్యోగాలు బాగా దొరకడంలేదని వ్రాసింది. ఈ వ్రాతను రుజా చేసుకోడానికి, తిగిన ఉపపత్తులనుకూడా చూపించింది.

నేడు ఒక విలేకరి శ్రీ నెహ్రూను ఈ విషయమై ప్రశ్నించారు "ఉద్యోగాల్లోకి జనాన్ని ఎటా తీసుకుంటున్నది వారు తెలియదు" అని ఆయన సమాధానం ఇచ్చారు.

నెహ్రూ ఆత్మజిజ్ఞాస

న్యూఢిల్లీ, జూన్ 4. "నేను పొరపాటున జెనానికి వాయకుణ్ణయినవాణ్ణి. నేను పరమ ఉదాసీనుణ్ణి" అని శ్రీ నెహ్రూ నేడు ప్రతికావిలేఖరులతో మాట్లాడుతూ తిన్నుగురించి తామ చెప్పుకువచ్చారు.

'న్యూ సెట్‌మన్ అండ్ నేషన్' అనే పత్రిక సంపాదకుడు శ్రీ నెహ్రూనుగురించి వ్రాసూ 'వచ్చే ఎన్నికలలోగా కాంగ్రెస్ రెండుగా చీలిపోతుంది. ఒక పక్షం దక్షిణ పక్షంగా, రెండోది వామ పక్షంగా తయారవుతాయి. ఈ వామ పక్షం నాయకత్వాన్ని శ్రీ నెహ్రూ పుచ్చుకుంటారు" అని వ్రాశారు.

శ్రీ మార్టిన్ వ్రాసిన దాన్నిగురించి మీ అభిప్రాయం ఏమిటని ఒక విలేఖరి అడగ్గా, శ్రీ నెహ్రూ ఈలాఅన్నారు: "దీన్ని నేను సరిగా సంబాళించుకోగల్గితే, అదే నాకు చాలు. నేను పొరపాటున నాయకుణ్ణైనాను. నేను పరమ ఉదాసీనుణ్ణి. అందుచేతనే నేను ఈ నాయకత్వంలో విజయుని అవుతున్నానేమోననికూడా నాకు అన్పిస్తూ వుంటుంది. ఈ రెండు విరుద్ధధర్మాలు అయినా నాలో ఇవి నిజాలు. నాకు నాయకత్వం వహించాలన్న పెద్దమనుకారం ఏమీ లేదు. ఆ నాయకత్వం అంటూ లేకపోతే ఎంతో సంతోషిస్తాను. సమాజంలో నీకుఅక్కరలేని వస్తువు, నీ ఒళ్లో వచ్చిపడుతూ వుంటుంది. నీవు కావాలి అనుకున్నది నీదగ్గరకు రాకుండా చెయ్యి జారిపోతూ వుంటాయి.

ఒక విలేఖరి: అయితే, మరి ఇప్పుడు మీ చెయ్యిజారిపోయిన వస్తువు ఏమిటంటారు?

ఈ ప్రశ్న విని అంతా పగలపడి నవ్వారు. శ్రీ నెహ్రూగూడా వారితో కలిసారు.

ఎర్రంమంజిల్ చేరువలోని ఉద్యోగుల నివాస గృహాలు

సర్దుబాట్ల ప్రతిపాదనలు పంపించవలసిందిగా ఆదేశం

హైదరాబాదు, జూన్ 5: ఎర్రంమంజిల్ వద్ద నాన్ గెజెటెడ్ ఉద్యోగుల నివాస గృహాలను భవనాలూ, రవాణా శాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఈనెల 3 వ తేదీన తనిఖీ చేశారు. ఈ ఇండ్లకు జరుగవలసిన చిన్న చిన్న సర్దుబాటు పనులకు సంబంధించిన ప్రతిపాదనలను పంపించవలసినదిగా భవనాలశాఖ ఇంజనీర్లను మంత్రి ఆదేశించారు.

ఉద్యోగుల నివాస గృహాలవద్ద మంత్రిగారు శ్రీ వి. కె. రావు వ్యాఖ్యానం చెప్పారు. ఇండ్లకు వెనకవైపున దొడ్డి ఉంటే యేర్పాటు అవసరమనీ, ఇండ్లకు ముందు ఇనుపతీగె చట్రాలను అమర్చడం అవసరమని మంత్రికి విన్నవించారు. ఇండ్లలో ప్రస్తుతం ఈ కింది అసౌకర్యాలు ఉన్నవనీ వీటిని వెంటనే తొలగించాలనీ ఉద్యోగులు మంత్రికి చెప్పారు: "కక్కూసు దొడ్డి తలుపులను వెనక వైపునకు మార్చాలి. స్నానాల గదులలో పగలుకూడా చీకటిగా ఉంటుంది; అందువల్ల పగలు కూడా దీపాలు వేసుకోవలసి వస్తోంది. ఇండ్లకు వెనకవైపు వాడకు అడ్డేమీ లేదు. వెనక వైపు అస్సెస్సాని కప్పవెయ్యడం అవసరం. ఇండ్లకు ప్రహరీ గోడలు కట్టించడం అత్యవసరం. మేడమీదనుంచి మురుగునీళ్ళు వచ్చి కింది భాగంమీద పడుతున్నవి. అట్లా పడకుండా గొట్టాలవంటి వాటిని ఏర్పాటు చేయించాలి. మేడమీదనుంచి పిల్లలు కిందపడకుండా ఇనుపతీగల చట్రాలను అమర్చడం అవసరం. సగం తెరిచే కిటికీలను ఏర్పాటు చేయించాలి. గదులలో నుంచి నీళ్ళుబయటికి పోయే తూములను ఏర్పాటు చేయించాలి."

"కర్నూలులోని ఇండ్లమాదిరి కాకుండా ఒక గదికీ ఇంకొకగదికీ సంబంధంలేకుండా ఇక్కడ ఇండ్లను నిర్మించారు. ముఖ్యంగా ముందుగదికీ మిగతా ఇంటితో సంబంధం ఉండదు. అందులోంచి లోపలికి వెళ్ళేందుకు తలుపు పెట్టించాలి. తలుపు గడియలు చాలా సుతారంగా ఉన్నవి. కనీసం పెద్దతలుపుకైనా గట్టిగడియను ఏర్పాటు చేయించాలి. కర్నూలులోమాదిరిగా నీళ్ళు నిలవచేసేందుకు సిమెంటుతొట్లను కట్టించాలి."

ఇద్దరు సూపరింటెండెంట్లు ఇండ్లలోకీ, ఒక సమాస్తా ఇంట్లోకీ, ఒక జవాను ఇంట్లోకీ మంత్రివెళ్ళి తనిఖీ చేశారు. అవి ఇంకా ఖాళీగా నేడున్నవి. నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల అసౌకర్యాలను మంత్రి శ్రద్ధగా తెలుసుకున్నారు.

అస్సెస్టాస్ కప్పులు వేసిన మేడమీదిభాగాలలో ఉండడానికి జవాన్లు ఇష్టపడడం లేదు. కనుక అందుకేదో ఉపాయం కనిపెట్టవలసినదిగా ఇంజనీర్లను మంత్రి శ్రీ మందుముల నరసింగరావు కోరారు. ఆ వాడలోని బావికి ప్రహరీ గోడను కట్టించవలసినదిగా అధికారులను మంత్రి ఆదేశించారు. ఇంతివరకూ పూడ్చని గుంటలను వీలైనంత త్వరగా పూడ్చించవలసినదిగా ఆదేశించారు.

ఆ వాడలో బడికివెళ్ళి చదువుకునే వయస్సు వచ్చిన పిల్లలు 250 మంది ఉన్నారు కనుక ఒక ప్రాథమిక పాఠశాలనూ, ఒక మాధ్యమిక పాఠశాలనూ ఏర్పాటు చేయించవలసినదిగా కోరగా విద్యాశాఖమంత్రికి ఆవిజ్ఞప్తి చేయవలసినదిగా రవాణాశాఖ మంత్రి సలహా చెప్పారు. నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సమస్యలను అంతి సానుభూతితో విచారించేందుకు మంత్రికి ఆవాడ కార్మికుల సంఘం అధ్యక్షుడు కృతజ్ఞత చెప్పారు.

సైప్రస్‌కు ఆరబ్ రిపబ్లిక్ సహాయం

సర్ మెకారియోస్‌కు నాసర్ వాగ్దానం

కైరో, జూన్ 4: సైప్రస్ స్వాతంత్ర్యోద్యమంలో అవసరమైన సహాయాన్ని చేస్తామని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ నేడు ఆర్చి బిషప్ మెకారియోస్‌కు హామీ ఇచ్చారు.

శ్రీ మెకారియోస్ గౌరవార్థంఇందు చేసిన సందర్భంలో శ్రీ నాసర్ ఇలా తెలిపారు: "సైప్రస్ స్వాతంత్ర్య పోరాటానికి మేం మద్దతు ఇస్తున్నాం. ఆ దేశం స్వాతంత్ర్యాన్ని పొందినంతవరకూ మా స్వాతంత్ర్యానికి కూడా హామీ లేదు. మీ పోరాటంలో అవసరమైన సహాయాన్ని మేముచేస్తాం. నేను మీతో మాట్లాడినందుకు ఇక్కడినుంచి సైప్రస్‌కు ఆయుధాలు పంపుతున్నానని కొంతమంది ఆరోపించవచ్చు. ఇలాంటి వాటివల్ల మా విధానంలో మార్పు రాదు."

భాషాసమస్య: కార్యవర్గం తీర్మానమే ప్రభుత్వం విధానం

నెహ్రూ ప్రకటన: అన్నిరాష్ట్రాల్లో అమలుపరచాలనీ కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 4: భాషాసమస్యనుగురించి ఈమధ్య కాంగ్రెసు కార్యవర్గంచేసిన తీర్మానంలో వున్న విధానమే భారతప్రభుత్వం విధానం అని, దేశంలో అన్నిరాష్ట్రాలు ఈవిధానాన్ని అనుసరించేటట్లు దూడ్డానికి కేంద్రప్రభుత్వం కృతనిశ్చయం అయి వున్నదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ స్పష్టంచేశారు.

శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో ఈలా అన్నారు కార్యవర్గం ఈ తీర్మానాన్నికి సంబంధించినంత వరకు, అన్నిరాష్ట్రాలు దాన్ని అమలు జరిపేట్లు చూడటమే ప్రభుత్వం పద్ధతి. ఇందులో అవసరమైతే, కేంద్రం కొన్ని నియమ నిబంధనలను ప్రకటిస్తుంది. లేదా రాష్ట్రపతి తమ ఆదేశాలను జారీచేస్తారు. అయితే ఒక్కవిషయంమాత్రం ఇక్కడ స్పష్టంగా చెప్పకతప్పదు. కాంగ్రెస్ కార్యవర్గం చేసిన భాషాసమస్య తీర్మానంలో ప్రభుత్వం విధానం ఏమిటో వుంది. అదే ప్రభుత్వం విధానం అందువల్ల ఆ తీర్మానం అమలు జరిగేటట్లు ఈ ప్రభుత్వం తప్పకుండా చూస్తుంది.

ఈతీర్మానంలో కొత్తవిధానం అంటూ ఏమీలేదు. ఆ వున్నదిఏమిటో అది రాజ్యాంగంలోనే వుంది. ఆ విధానాన్ని అన్నిరాష్ట్రాలు ఆమోదించాయి. కాని అది సరిగా అమలు జరగడంమాత్రం లేదు."

కాకినాడ వైద్యకళాశాలకు రు 1 లక్ష

పురపాలకసంఘ విరాళం

కాకినాడ, జూన్ 4: ఈపట్టణంలో ఏర్పాటుకొనున్న వైద్య కళాశాలకు వాలుగు సంవత్సరాయిదాలలో రు 1 లక్ష విరాళం ఇవ్వాలని పురపాలకసంఘం శ్రీ దంటు భాస్కరరావు అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

సమావేశ ప్రారంభంలో, పురపాలక సంఘానికి 17. 18 వార్డుల ఉపఎన్నికలలో గెలుపొందిన శ్రీ గంగాబత్తుల సత్యనారాయణమూర్తి, శ్రీమతి కాలెపు కమలాబాయినీ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేయించారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు నిర్మింపనున్న సేడియంకు ఉపరాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ చేతి శంకుస్థాపన జరిపించాలని తీర్మానించడమైనది. సమావేశానికి పురపాలక సంఘ ఇంజనీరు శ్రీ వెంకటేశ్వరరావు, నగర నిర్మాణశాఖఅధికారి శ్రీ షరీఫ్ కూడా హాజరయ్యారు. (స్వ. వి.)

గుడివాడ హోమియోకళాశాలకు రు 10 వేలు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ జూన్ 4: గుడివాడలోని హోమియోపతి కళాశాలకు 1958-59 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం పదివేల రూపాయలు విరాళంగా మంజూరు చేసింది.

దేశీయ వైద్య విధానంలో పరిశోధనల నిమిత్తం 58-59 లో భారత ప్రభుత్వం రు 22 లక్షల 80 వేలు కేటాయించింది. దీనిలో జామనగర్ లోని కేంద్ర పరిశోధనా సంస్థకు రు 177 వేలు, గుడివాడలోని హోమియో కళాశాలకు రు 10 వేలు, అలీఘర్ లోని తిబియా కళాశాలకు రు 22,800, పూనాలోని నిసర్గోపచార ఆశ్రమానికి రు 33 వేలు విరాళంగా మంజూరు చేశారు.

భాట్మాండు, జూన్ 4: భాట్మాండు లోయలో నీటి ఎద్దడి ఏర్పడుతున్నందున వరణజపాలుచేసే ఏర్పాట్లు చేయవలసిందని కమీషనరుకు నేపాల్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. నీటిరక్షణకు అత్యావసర చర్యలను కూడా ప్రభుత్వం తీసికొంది.

వివిన్‌బోస్ సంఘవిచారణ

4½ గంటలపాటు కృష్ణమాచారి సాక్ష్యం

న్యూఢిల్లీ, జూన్ 4: ముంద్రా బాగోతంలో అధికారుల పాత్రను గురించి వివిన్‌బోస్ విచారణ సంఘం ఎదుట మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడు నాలుగున్నర గంటలపాటు సాక్ష్యమిచ్చారు.

ముఖ్యాంశం శ్రీ కృష్ణమాచారి ప్రధాన మంత్రితో చించారగించారు. అనంతరం దేశీయాంగ మంత్రి శ్రీ పంత్‌ను కలిసికొన్నారు.

శ్రీ కృష్ణమాచారికి ముందు శ్రీ ఫిరోజ్ గాంధీ సాక్ష్యాన్ని విచారణ సంఘం పరిశీలించింది.

రేపు ఆర్థికశాఖ కార్యదర్శులు శ్రీ వి. కె. నెహ్రూ, శ్రీ మజుందార్ లు సాక్ష్యమిస్తారు.

అనంతరం 9 వ తేదీన బొంబాయిలో విచారణ ప్రారంభిస్తారు.

భారతకుప్రపంచ బ్యాంకు ఋణాలు

న్యూఢిల్లీ జూన్ 4: మనకు ఇచ్చిన ఋణాలను తక్కువలింగా వినియోగపరచి చేయవలసిందని ప్రపంచ బ్యాంకును భారత ప్రభుత్వం కోరలేదని కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది.

కాలేజి ఆఫ్ యింజనీరింగ్
అమరావతి రోడ్, గుంటూరు (ఆంధ్రప్రదేశ్)

కేంద్రప్రభుత్వముచే B.E., or B. Sc (Engr) డిగ్రీలకు సమానముగా తీర్మానింపబడిన A M. I. E. పరీక్షలకు అనుభవము గొప్ప విద్యార్హత కలిగిన యింజనీర్లు, ప్రొఫెసరు, లెక్చరరు వెయింటర్, B. A., B. Sc విద్యార్థులు అట్ 8 సంలు (యింటర్ M. P. C. గ్రూప్‌తో pass కావలెను) ప్రీయూనివర్శిటీ బాథమెటిక్సు ఫిజికల్ సైన్సుతో pass అయినవారికి 4 సంలు కోర్సులు ది 26-6-58 నుండి ప్రారంభమగును. ప్రాస్పెక్టస్ అడ్మిషన్ ఫారములకు ఒక రూపాయి M. O. పంపుడు.

బాతినేని సూర్యనారాయణరావు, C. E., A. M. I. E. (Ind) ప్రిన్సిపాల్.

ఓవర్సీర్ డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు
ప్రారంభం: 6—6—1958
ఎస్.ఎస్.ఎల్.సి., మెట్రిక్, హైచ్.ఎస్.సి. తప్పినా ఫ్యాసు అయినా కాంపోజిట్ బాథమెటిక్స్ చదివినా లేకపోయినా ఈకోర్సు చదువవచ్చును. కంపోజిట్టు బాథమెటిక్సు లేనివారికి ప్రత్యేక తరగతులు గలవు ఉద్యోగవిషయంలో యీ కాలేజి సహాయం చేయును. హాస్టలువసతి కలదు.
అనుభవజ్ఞులైన ఇంజనీర్లు—చక్కని శిక్షణ
నెలవారి పరీక్షలు—ప్రత్యేక శ్రద్ధ. సిబంధనావళి: 25 న. పై.
విజయ ట్యుటోరియల్ కాలేజి
(ఇంజనీరింగ్ సెక్షన్) ప్రకాశంరోడ్డు, విజయవాడ. 2.

ఆల్జీరియన్లకు ఫ్రెంచి పౌరసత్వం

డిగాలీప్రకటన: అల్జియర్స్‌లో ఘనస్వాగతం

ఆల్జియర్స్, జూన్ 4: ఆల్జీరియాలో అందరు ఇకముందునుంచి ఫ్రెంచిపౌరులైపోతారు. అందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు వుంటాయి అని ఫ్రెంచి ప్రధానమంత్రి జనరల్ డిగాలీ నేడు ప్రకటించారు.

ఇప్పుడు చాలామందికి ఈహక్కులు లేవు. వారికి మనం ఆ హక్కులు ఇవ్వాలి. తిండిలేనివారికి తిండి చూపెట్టాలి. గౌరవం లేనివారికి గౌరవాన్ని సమకూర్చిపెట్టాలి అన్నారు.

జనరల్ డిగాలీ నేడు పారిస్ నుంచి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఆయనకు జనం బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు. ఇది అంతా ఆల్జీరియా ప్రజారక్షణ సంఘం సభ్యులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. వారిలో ఒకరు "మేము విజయాన్ని సాధించాము. ఈ మా సంఘం ఇంకా పని చేయవలసి వున్నదని జనరల్ డిగాలీ ఆమోదించారు" అన్నారు.

ఆల్జీరియాను ఫ్రాన్సులో కలిపివేయవలసిన అవసరం జనరల్ డిగాలీకి అర్థం అయినటు ఇంకొకరికి అర్థంకాలేదని, ఈ విలీనోద్యమ నాయకులను ఆయన బాగా అభినందించారని, ఆయనభావాలకు తమ భావాలకు తేడా ఏమీ లేదని గూడా ఆయన అన్నారు.

అయితే, జనరల్ డిగాలీ మంత్రిమండలిలో కొందరు కొందరు మంత్రులు ఆల్జీరియాలోని ఫ్రెంచి ప్రజలకు నచ్చలేదు. అదిగాక, ఆల్జీరియాలోని ఫ్రెంచివారికీ, ముసీలలకు నచ్చే పరిష్కారాన్ని ఆయన కుదర్చగలడన్న విశ్వాసం కూడా ఇందులో చాలా మందికి లేదు. ఫ్రెంచి గాలీ సమ్మటం బలాల నాయకుడు, ఆల్జీరియాలో ఫ్రెంచి తిరుగుబాటు నాయకుడు అయిన జనరల్ సూసు, డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక విలేఖరితో గొప్పిగా పొరపుతూ జనరల్ డిగాలీ మా యిష్టం ప్రకారం నడవాలిసిందే" అన్నారు. ఆయన మాటల ప్రకారం నడుస్తాడన్న విశ్వాసం మాకు వుందిఅని చెప్పారు.

ఈలోగా ఆల్జీరియా ప్రజారక్షణ సంఘంలో కలతలు పుట్టినట్లు గూడా వార్తలు వస్తున్నాయి. ఇంతివరదాకా ఈ సంఘాన్ని బలపరుస్తూ వచ్చిన ఆల్జీరియర్స్ పట్టణం మేయరు శ్రీ జాక్వే ఛెవాలూ ఇప్పుడు తమ పదవికి రాజీనామా ఇచ్చారు. ఆల్జియర్స్ ప్రజారక్షణ సంఘంతో పడకనే ఆయన ఈపని చేసినట్లు తెలుస్తోంది.

టెలిగ్రఫి & వైర్‌లెస్. టెలిఫోన్
టైపు & షార్టుహాండు
పై కోర్సులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అప్లికేషను ఫారము కొరకు 50 న.పై॥ పంపండి. సెక్రటరి,
ఆంధ్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి,
శేషాద్రిశాస్త్రి వీధి,
బకింగ్ హామ్ పేట-P.O. విజయవాడ-2.

టాన్సిల్ వ్యాధులు
ఈ మందు రెండు పూటలు రాయుచుండిన గొంతులోని ఉండల (Tousils) వాపును, పెరుగుదలను తగ్గించి స్వస్థతకు తెచ్చును వెలిపోరు. పి. జన్నిమందులషాపులో దొరకును
ఓషధి ఫార్మక్యూటికల్స్, గుడివాడ



గజి
(ECZEMA)
మొదలైన చర్మ వ్యాధులకు
లిచ్చెన్సా
వాడండి
DCZ-II-T6
అన్ని చోట్లా దొరకును.
జెర్మనీలో తయారుచేయబడినది.



ప్రాత
ఉత్తమంగా
వుండుటకు
ప్రెసిడెంట్
ఫౌన్‌టెన్ - కలము

తరచుగా
మూత్ర విసర్జన
తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకర మైన విషయం. అది శరీరతత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజురోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకవస్తుంటుంది. ఆరం భంలో శారీరకంగా కాని, మానసికంగా కాని శ్రమపడడానికి అయిష్టత, వడుం నొప్పి, దృష్టి మాంద్యం తొడలవద్ద తిమ్మిరి, సర్వ సాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయక పోతే, పుత్తరోత్తరా అమితదాహం, ఆకలి, నోరు గొంతు ఎండుకుపోవుట, దురద. కాళ్లలో నల్లటం. బరువు తగ్గడం. శరీర మంతా పోట్లు, కీళ్లవాతం. కళ్లమీద, టి. బి; మధుమేహం, రాదవుండు తదితర తీవ్ర వ్యాధులకు గురికావలసివస్తుంది. "వీనస్ చారం" బిళ్లలు వాడి, వేలాదిమంది కమనం పొంది మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం కాత్రీయంగా. అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన జిరములలోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్స మొదలు పెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే అమిత దాహం తగ్గి తరచుగా మూత్ర విసర్జన చేయడం సరిచిపోతుంది. కొద్ది రోజులలోనే జీవిత సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారం"బరువు తక్కువ. నిరపాయమైనది తీసుకొనడం మరఖం. ప్రత్యేక కఠిన పథ్యాలు కానీ లంఘనాలు చేయవలసినవసరంకానీ వుండదు. రోగులు పుష్టి పొందుటకై బలవర్ధకరమైన వివిధ పదార్థములను భుజించవచ్చును కోరిన వారికి పూర్తి వివరాలు కల సారవ్యతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు రు. 6.75 న. పై. మాత్రమే. ప్యాకింగ్, పోస్టేజి వుచితం. దొరకుచోటు.
వీనస్ రీసర్చి లేబరేటరీ, (A. P.)
పో. బా. నెం. 587, కలకత్తా.

లక్షలాది ప్రజలు వాడునది
సూచనకు-సరళమైనది
జామా అయిల్
అమర్‌కోస్
అసలు గ్యారంటీ పౌడర్
ఉత్పత్తి మానుకు
టలమునకు
AMARCOSE
జామా ఫ్యాన్సులర్
జులబుట్టుటకు
ZAMA
జామా రబ్
ZAMA
జామా
అయిల్ & రబ్
జలబుబుకు, దురుకు
తలనొప్పులకు
P.B. 818

ట్రైలర్ హైస్కూలు

నరసాపూరు, ప॥ గో॥ జిల్లా

ఒక ఎల్. ఇ. ఇ., ఒక అగ్రికల్చరల్ ఇన్‌స్ట్రక్టర్,—(బియస్‌సి అగ్రికల్చర్) 2-వ గ్రేడ్ తెలుగు పండితులు కావలెను. 15-6-58 లోగా కరస్పాండెంటుకు దరఖాస్తు చేయవలెను.

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీయరింగ్. పూర్ణా బిల్డింగ్స్. విశాఖపట్టణం.

ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వముల వారి పరీక్షలకు చెందిన సివిల్ ఇంజనీయరింగులోని ఓవర్సీయరు, డ్రాఫ్స్‌మన్ కోర్సులతరగతులు 11-6-58నుంచి ప్రారంభింపబడును. ప్రాస్ పెక్టసు అడ్మిషన్ ఫారములకు 50 న. పై. ప్రిన్సిపాల్ గారికి పంపి తెప్పించుకొనవచ్చును.

ప్రిన్సిపాల్.

డబ్ల్యు. జి. బి. కాలేజి

భీమవరం (ప॥ గో॥ జిల్లా)

కాలేజి హాస్టలులకు, కొంటేనుకు అనుభవపరులైన వంటవారు కావలెను దరఖాస్తుదారు దక్షిణ యిండియాలో ప్రతి సమైన వంటకొలన్నీ చేయుటకు దక్కగా తెలిసివుండవలెను. ఇంగ్లీషు కొంత తెలిసిన మంచిది. వయస్సు, అనుభవము, విద్యాయోగ్యతలు, కావలసిన జీతము వివరములతో ప్రిన్సిపాల్ గారికి 15-6-58 తేదీలోగా చేరేట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తుదారు ఇంటర్వ్యూకు, పరీక్షకు హాజరగుటకు పంపినట్లుగా నుండవలెను.

ప్రిన్సిపాల్,

శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణకాలేజి

నరసరావుపేట

కాలేజి 1958 జూన్ 26 వ తేదీన తిరుగా తెరవబడును. ఈ క్రింది కోర్సులకు విద్యార్థులు 15 జూన్ నుండి చేర్చుకొనబడుదురు.

1. ప్రి-యూనివర్శిటీ కోర్సు.
2. మూడుయేండ్ల బి. ఏ, బి. ఎస్‌సి, బికాం, కోర్సులు.
3. రెండుయేండ్ల బి.ఏ. డిగ్రీకోర్సు.

పై కోర్సుల పూర్తి వివరములు, దరఖాస్తుఫారములుగల ప్రాస్పెక్టస్ కావలసినవారు రు. 1/- ఎం. ఓ. ద్వారా లేక స్వయంగా చెల్లించి పొందవలెను.

ఐ. రంగనాయకులు,
ప్రిన్సిపాల్.

చిట్ టెండరు నోటీసు

శ్రీకాకుళం పట్టణములో ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల భవనము చేసిమెంటు పైన కట్టుటకు తే 26-6-1958 సాయంత్రం గం 4 లు వర్కు శ్రీకాకుళం డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే సీలు టెండర్లు స్వీకరించబడును.

రెవిన్యూ డివిజిటు క్రింద స్టేటు బ్యాంకులోగాని ట్రెజరీలలోగాని చలానా రూపంలో కట్టవలసిన ధరావత్తు సొమ్ము...రూ. 10,000 లు.

పూరి టెండరు ఫారము ఖరీదు అమ్మకపు పన్నుసహా రు. 15-30 న. పై॥ టెండరు ఫారములు దొరుకు తేది 15-6-1958.

కంట్రాక్టు ఫారము కె 2.

సూపరింటెండింగు ఇంజనీరు,
ధవళేశ్వరం సర్కిలు.

ప్రకటన

వైద్యవిద్యలో ప్రీ ప్రొఫెషనల్ కోర్సు ఎం.బి.బి.ఎస్. కోర్సులకు దరఖాస్తులు

(ఆంధ్రప్రదేశ్)

లోగడ పైకోర్సులలో ప్రవేశము పొందుటకు ప్రకటించిన నోటీసులో, ఆంధ్ర ప్రదేశ్ వందలి విద్యార్థులు భర్తీచేసిన తమ దరఖాస్తులను ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం వారికి పంపుకొనవలసినదిగా ప్రకటింపబడినది. ప్రస్తుతము పై ప్రకటనకు సవరణగా భర్తీ చేసిన దరఖాస్తును ఆంధ్ర ప్రదేశ్ లోని విద్యార్థులు, ప్రిన్సిపాల్, గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు వారికి పంపుకొనవలసినదని తెలుపడమైనది. (ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం వారికి పంపనవసరంలేదు.) దరఖాస్తు లన్నియు 25-6-58 తేదీనగాని అంతకు ముందుగాని చేరునట్లు పంపవలెను.

కే. ఎన్. రావు,
(డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్)

1956 వ సంవత్సరపు కంపెనీల చట్టము 412 (2) సెక్షను ననుసరించి

ప్రకటన

శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండు వీవింగు మిల్సు, పందిలపాక లాలూకు భాగస్థులకు ఇందుమూలముగా తెలియపరచునది ఏమనగా: ఇదివరలో మన కంపెనీ మేనేజింగు డైరెక్టరు అసిస్టెంటు మేనేజింగు డైరెక్టర్లలో ఒక్కరికి సంవత్సరమునకు రు 1,500/- రిమ్యూనరేషను యివ్వబడుచుండెను. ఈ కంపెనీవారి ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషనులోని సె॥ 88 రు క్లాజు ననుసరించి జనరల్ బాడీవారు మన కంపెనీ మేనేజింగు డైరెక్టరు అసిస్టెంటు మేనేజింగు డైరెక్టర్లలో ఒక్కరికి 1957-58 సంవత్సరమునకు రు 3,000/- రిమ్యూనరేషను యివ్వవలెనని తీర్మానించియున్నారు. ఈ ప్రకారం రిమ్యూనరేషను హెచ్చింపుకు పై చట్టములోని 412 (1) సెక్షను ననుసరించి సెంట్రల్ గవర్నమెంటువారి అనుమతి నిమిత్తం దరఖాస్తు చేయడమైనది.

మేనేజింగు డైరెక్టరు,
శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండు వీవింగు మిల్సు, పందిలపాక.

మద్దిపాడు హత్యానేరం

ముద్దాయిల విడుదల

సెషన్సుకు పంపనక్కర్లేదని

నేరారోపకుల వాదన

ఒంగోలు, జూన్ 2: మద్దిపాడులో ఈ నెల 23 రాత్రి గంగిశెట్టి వెంకటసుబ్బయ్య హత్యజరిగిన సందర్భంలో విచారించబడిన నున్నా రంగనాయకులు, అతని సోదరుడు పాండురంగం, లను విడుదలచేస్తూ సెకండ్ కాస్ మేజస్ట్రేటు జనాబ్ యం. కమాలుద్దీన్ తీర్పు నిచ్చారు. నేరం ఋజువుకావడానికి ప్రత్యక్ష సాక్ష్యాధారాలేవి కన్పించలేదని మేజస్ట్రేటు తీర్పులో పేర్కొన్నారు. నేరారోపకుల కథనం ఇది:

వెంకటసుబ్బయ్య భార్యలు గరికపాటి వెంకటసుబ్బమ్మ పదిసెలపాటు కాపురం చేసి భర్తను ఒదిలేసింది. స్వగ్రామానికివచ్చి తిల్లి వద్దనే ఉంటోంది. క్రమంగా రంగనాయకులతో సంబంధం పెట్టుకుంది. అతని సోదరుడు పాండురంగంతోకూడా అప్పుడప్పుడు అక్రమ సంబంధం పెటుకునేది. ఈ సంగతి వెంకటసుబ్బయ్యకు తెలియదు. మూర్వి 27 రాత్రి రంగనాయకులు, వెంకటసుబ్బయ్య కలిసే వెంకటసుబ్బయ్య ఇంటికొచ్చారు. భోజనాలయినాక వెంకటసుబ్బయ్య ఎలో వెళ్ళాడు. రంగనాయకులు తిరిగివచ్చి వెంకటసుబ్బమ్మను ఒంటరిగా గదిలోకి తీసుకెళ్లాడు వెంకటసుబ్బయ్య తిల్లి వాకిట్లో నిద్దరవుతోంది. వెంకటసుబ్బయ్య తిరిగొచ్చేసరికి చెల్లెలి ప్రవర్తన చూసి మండిపడ్డాడు. రంగనాయకులు తుమాపణ కోరుకుని వెళ్ళిపోయాడు. ఆ తరువాత చెల్లెల్ని, తల్లిని వెంకటసుబ్బయ్య బాదాడు. తల్లి, చెల్లెలు, భయపడి ఇంకో ఇంట్లో దాక్కున్నారు. వెంకటసుబ్బయ్య తలుపు గడియవేసుకుని నిద్దరబోయాడు. కొంతసేపటికి పాండురంగం, రంగనాయకులు, వచ్చి తలుపులు త్రోసి కర్రలతోను, చేతులతోను, వెంకటసుబ్బయ్యను మోదారు. అతను చనిపోయాడు."

"రొమ్ము మీద కూర్చుని, కీళ్ళనొక్కి చంపినట్లు వైద్యుడు సాక్ష్యపత్రం ఇచ్చారు."

మేజస్ట్రేటు తీర్పునిస్తూ ముద్దాయిలను సెషన్సుకు పంపేందుకు ఆధారాలులేవని నేరారోపకులే అంగీకరించినందున ముద్దాయిలను విడుదలచేయవలసిందిగా ఆదేశించారు. ముద్దాయిల తరఫున శ్రీ కరణపటి పట్టాభిరామయ్య, వాదించారు. అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ పి. యస్. రామచంద్రరావు నేరారోపణచేసి వాదించారు.

(స్వ. వి.)

పోచంపాడు ఇచ్చంపల్లి ప్రాజెక్టులు

ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుల విన్నతి

హైదరాబాదు, జూన్ 3: పోచంపాడు ఇచ్చంపల్లి ప్రాజెక్టుల నిర్మాణం పని రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలోనే ప్రారంభం కావాలని తెలంగాణా ప్రజలు కోరుతున్నారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు:

"ఇచ్చంపల్లితో ప్రాజెక్టు నిర్మాణం స్థలానికి రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు ఇటీవల వెళ్ళినప్పుడు కరీంనగరంజిల్లా ప్రజలు, గ్రామస్థులు తమ కోరికలను ఆయనకు విదిత చేశారు విద్యుచ్ఛక్తిని తయారుచేసేటు ఇచ్చంపల్లి ప్రాజెక్టును నిర్మించడానికి సుమారు రు 30 కోట్లు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టుద్వారా మెత్తం నాలుగున్నర లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తయారవుతుంది."

"నీటి పారుదలకు కూడా ఉపయోగించేట్టు దీనిని నిర్మించాలంటే ఇంకా రు 60 కోట్లు దాకా ఖర్చు కావచ్చు. అక్కడ పడికగర్భం చేరువలో గట్టిరాయి తగులు లోంది కనుక సులభంగా ప్రాజెక్టును నిర్మించవచ్చు."

గుంటూరు పట్టణ కాంగ్రెసు ఎన్నికలు

తెనాలి, జూన్ 2: గుంటూరు పట్టణ కాంగ్రెసు సంఘ ఎన్నికలు మొన్న జరిగినవి. ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ కొత్తి వెంకటేశ్వర్లు
కార్యదర్శి: శ్రీ వరిగూటి వెంకటరెడ్డి,
సభ్యులు: శ్రీయుతులు హాజీ కిలేమాకాన్, యం.యస్. పాలార్, మాధుం వెంకట నారాయణ, మెట్టు పెదమల్లారెడ్డి, సుంకర వెంకటేశ్వర్లు, బిందూర్తి రాజగోపాలాచారి, నూతిక్కి కోటేశ్వరరావు గారలు. సహాయ ఎన్నికోద్యోగి శ్రీ రాచిపాటి ఆంజనేయులు ఈ ఎన్నికలు నిర్వహించారు.

ప్రొద్దుటూరు జాతీయ కాశ్మీరు సంఘటన

పట్టణంలోని ముస్లింలు సమావేశమై జాతీయ కాశ్మీరు సంఘటనశాఖ స్థాపించారు. అధ్యక్షులు: ఉప్పులూరు ఖాదర్ షాహిద్దీన్, ఉపాధ్యక్షులు: పయ్యద్ ఖాసింసాహెబ్, కార్యదర్శి: ఉప్పులూరు అబుల్ అజీజ్, సభ్యులు: పై. అబ్దుల్ ఖాదర్, బాబా సాహెబ్. ఖాదర్ సాహెబ్, సి. ఫకీరుద్దీన్ గారలు.

గుర్రంకొండ వేసవి విశ్రాంతికేంద్రం

త్వరగా పనిజరిపించే కృషి

హైదరాబాదు, జూన్ 3: గుర్రంకొండను (హార్ సీ హిల్) వేసవి విశ్రాంతి కేంద్రంగా రూపొందించే పనిని త్వరగా జరిపించేందుకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, సహకార శాఖ మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ ఈ నెల 6 వ తేదీన అక్కడికి వెళ్లారు. గుర్రంకొండకు మంచినీటి సరఫరా పథకాన్ని అభివృద్ధి చేయించి, రోడ్డును బాగుచేయించి, విద్యుచ్ఛక్తి సరఫరా చేయించేందుకు రు 10 లక్షలు ఖర్చయ్యే పథకాన్ని ప్రభుత్వం తయారు చేయించింది. రోడ్డూ, భవనాలూ, పట్టణ అభివృద్ధి నిపుణుల సంఘం ఈ నెల 5 న గుర్రంకొండకు వస్తుంది.

హార్ సీహిల్ అనే పేరుకు బదులు దానికి అశ్వాద్రి అనిగానీ, గుర్రంకొండ అనిగాని పేరు పెట్టాలని "ఆంధ్రపత్రిక" పాఠకులలో ఒకరు ఇటీవల చేసిన సూచనను ప్రభుత్వం గమనించిందనీ సహకారశాఖ మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ చెప్పారు.

ఆంధ్ర సంగీత నాటక అకాడమీ

వ్యవహార్త నియామకం

హైదరాబాదు, జూన్ 3: పూర్వ హైదరాబాదు ప్రభుత్వ సహాయ కార్యదర్శిగా పనిచేసి విరమించిన శ్రీ కలవకొలను వెంకట్రామయ్యను ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వ్యవహార్తగా నియమించారు. త్యాగరాజ గానసభకు పది సంవత్సరాలుగా శ్రీ వెంకట్రామయ్య ఉపాధ్యక్షుడుగా ఉంటున్నారు; కార్నాటక సంగీత పరిషత్తుకు ఆయన కార్యదర్శి. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వ్యవహార్త కార్యాలయం ప్రస్తుతానికి సచివాలయంలో యేర్పాటు చేశారు.

సత్తెనపల్లి తాలూకా ఆయుర్వేద వైద్యమండలి

సత్తెనపల్లి, మే 30: తాలూకా ఆయుర్వేద వైద్యమండలి వార్షిక సమావేశం నిన్న "గాంధి భవనం"లో జరిగింది. శ్రీ రత్నాకరం శ్రీనివాసాచార్యులు అధ్యక్షతి వహించారు. గ్రామీణ ఆయుర్వేద వైద్యుల సౌకర్యాలే సమస్యలను గురించి చర్చ జరిగింది. సభాధ్యక్షులు. ప్రభుత్వం యేర్పరచిన వైద్యుల రిజిస్ట్రేషన్ నిబంధనలను వివరించి గ్రామ వైద్యులందరు రిజిస్టరు చేయించుకొనవలసిన అవశ్యకతను తెలిపారు. శ్రీ వి. సీహెచ్. కృష్ణమూర్తాచార్యులుమాట్లాడుతూ గ్రామీణ వైద్యులు అధ్యయనం ద్వారా శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకొని వైద్య వృత్తిలో ఉన్నతి ప్రమాణం సాధింపవలసిన అవసరం ఎంతయినా కలదని చెప్పారు. తరువాతి కార్యనిర్వాహకవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ రత్నాకరం శ్రీనివాసాచార్యులు, ఉపాధ్యక్షుడు: శ్రీ అవ్వారి దత్తాత్రేయశర్మ, కోశాధికారి: శ్రీ బుర్రా పూర్ణానందం, కార్యదర్శులు: శ్రీ దిగళ్ళ భద్రిరావు, శ్రీ వేల్పూరి సుందరరావు, సభ్యులు: తిరుక్కోటపల్లూరు హనుమంతరావు, గుంటుపల్లి రామకోటయ్య, దాసరి వెంకట్రావు, అంకాళ్ళ నాగాదాసు, పాసుగంటి సీతారామయ్య, చల్లా సూర్యనారాయణ, గారలు.

శ్రీ వేల్పూరి సుందరరావు వందనార్పణం చేశారు.

మున్నంగి పాఠశాల నూతనభవనానికి ప్రారంభం

తెనాలి, జూన్ 1: మున్నంగిబోర్డు ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి శ్రీ మంతెన వెంకట్రాజు గత నెల 29 న ప్రారంభంచేశారు. శ్రీ ఉన్నవ చింపయ్య అధ్యక్షతి వహించారు. శ్రీ లంకి రెడ్డి లక్ష్మారెడ్డి పతాకోత్సవం చేశారు. శ్రీ వంగా రామిరెడ్డి స్వాగతమిచ్చారు.

శ్రీ వెంకట్రాజు ప్రసంగిస్తూ శ్రీబొంతు గోపిరెడ్డి రు 10 వేలు విలువ చేసే స్థలం విరాళంగా ఇచ్చినందుకు ప్రశంసించారు. గ్రామానికి ప్రభుత్వం కలుకజేసిన సౌకర్యాలు వివరిస్తూ కాంగ్రెసుపట్ల ఆదరాభిమానాలు విడవాడరాదని విజ్ఞప్తిచేశారు. జిల్లాలో విద్యావ్యాప్తి, రోడ్డునిర్మాణం, ఎంతత్వరగా సాగుతున్నదీ చెప్పారు. శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ ప్రసంగించిన తరువాతి శ్రీ వంగా సీతారామరెడ్డి వందన మర్పించారు.

యువకుడు నిర్దోషి అని తీర్పు

హైదరాబాదు, జూన్ 3: శిక్షాస్మృతి 109 వ నిబంధన ప్రకారం పూచీ పడవలసినంత నేరం చేసినట్లు, సాక్ష్యం వల్ల ఋజువు కాలేదంటూ రామకోటేశ్వరరావు అనే నిరుద్యోగ యువకుణ్ణి వదలి పెట్టవలసినదిగా హైదరాబాదు నగర ప్రధాన మెజిస్ట్రేటు శ్రీ కె. వెంకటరత్నం ఆజ్ఞనిచ్చారు. సి. ఐ. బి. మార్కెట్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతూండగా రామకోటేశ్వరరావును అరెస్టు చేశామనీ, అటా అరెస్టుచేసి ఉంచకపోతే రామకోటేశ్వరరావు దొంగతనం చేసి ఉండేవాడనీ పోలీసులు వాదించారు. 109 వ నిబంధన ప్రకారం రామకోటేశ్వరరావు నేరం చేశాడనే వాదనను మేజిస్ట్రేట్ తోసేశారు.

భద్రాచలం వంతెన నిర్మాణం పని

మంత్రి వివరణ

హైదరాబాదు, జూన్ 3: భద్రాచలంవద్ద గోదావరికి వంతెన నిర్మాణం పని ఈయేడు ప్రారంభమయేందుకు అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తోందని రహదార్లశాఖమంత్రి శ్రీ మందుముల నరసింగరావు చెప్పారు. ఈ పథకానికి ప్రభుత్వం అత్యధిక ప్రాముఖ్యం ఇచ్చిందన్నారు.

ఆళ్ళగడ్డనుంచి అహోబిలంకు రు 7 లక్షల ఖర్చుతో రోడ్డునిర్మాణానికి అవసరమైన యేర్పాట్లుకూడా ప్రభుత్వం చేస్తోందని రహదార్లశాఖమంత్రి చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణంపని రెండు దశలలో జరుగుతుంది. మొదటి దశలో ఆళ్ళగడ్డనుంచి దిగువ అహోబిలందాకా కంకరరోడు వేస్తారు. ఆ తరువాత దిగువ అహోబిలంనుంచి ఎగువ అహోబిలందాకా రోడ్డు వేస్తారు.

ఈపనుల సందర్భంలో ఈ నెల 19 న అహోబిలంకు రహదార్లశాఖమంత్రి బెల్లి వస్తారు.

భారతదేశంలో ప్రధాన వైష్ణవ క్షేత్రాలలో అహోబిలం ఒకటి కనుక ఈ రోడ్డునిర్మాణం పనిని వీలైనంతత్వరగా ప్రారంభించటం అవసరమని రహదార్లశాఖ మంత్రికి శాసనసభ్యుడు శ్రీ సి. పి. తిమ్మారెడ్డి విజ్ఞప్తిచేశారు.

యువజన శిక్షణ శిబిరం

స్నాతకోత్సవం

గుడివాడ, జూన్ 1:

గత నెల 11 వ తేదీనుంచి 31 వ తేదీవరకు పల్నాడు కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన మురుసూరు గ్రామంలో నిర్వహించిన యువజన సేవా శిక్షణ శిబిరం స్నాతకోత్సవం 80 వ తేదీన జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా శాఖామాత్యులు శ్రీ వల్లూరు బసవరాజు స్నాతకోపన్యాసము చేశారు. ఆ సభకు శ్రీ కాకాని వెంకటరత్నంగారు అధ్యక్షతి వహించారు. 21 రోజులుగా యువజన సేవా శిక్షణ శిబిరవాసులు గ్రామంలో నిర్మించిన ఒక మైలు రెండు ఫర్లాంగుల రోడును, మంత్రి సందర్శించారు. మంత్రికి గ్రామ ప్రజలు, శిబిరవాసులు ఘన స్వాగతి మిచ్చారు. ఆ రోడ్డుకు ప్రారంభోత్సవం చేయవలసివచ్చినందుకు మంత్రిని పశ్చిమ కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజ్ సహకార్యదర్శి శ్రీ కలపాల సూర్యప్రకాశరావు కోరుతూ ఆ రోడ్డు పూర్వచరిత్ర, ప్రస్తుతం రైతులకు దాని వలన ప్రయోజనాన్ని గురించి తెలిపారు. ఆ రోడ్డుకు ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి శిబిరవాసులు, గ్రామస్థుల సహకారంతో దీక్షతో చేసిన కృషిని ప్రశంసించారు. శిబిరావరణలో మంత్రి గౌరవార్థం విందుచేశారు. తరువాత జరిగిన సభలో శ్రీ అరవపల్లి వేంకటేశ్వరరావు తమ నివేదికలో 21 రోజులలో జరిగిన కార్యక్రమాన్ని సమీక్షించారు. శ్రీ ముదునూరు వెంకటేశ్వరరావు వందనములర్పించారు.

యండగండిలో గ్రామ సహాయకులకు శిక్షణ

యండగండి, జూన్ 2: కపిలేశ్వరపురం జాతీయ విస్తరణ సేవా కేంద్రం ఆధ్వర్యాన గ్రామంలో గ్రామ సహాయకులకు వ్యవసాయంలో ప్రత్యేక శిక్షణను గత నెల 30 నుంచి నిన్న టివరకు ఇచ్చారు.

శ్రీ చుండ్రు సూర్యారావు పతాకోత్సవం చేశారు. శ్రీ గుణ్ణం రామమూర్తి అధ్యక్షతి వహించారు. శ్రీ పీరుగంటి బాపినీడు స్వాగతమిచ్చారు. శిక్షణ లక్ష్యాలు, శిక్షణ పొందేవారి కర్తవ్యాలు వివరించారు. శ్రీ కె. వి. పూర్ణచంద్రరావు ఆధునిక వ్యవసాయ పద్ధతులు వివరించారు. గ్రామ యువజన సంఘం పాండవోద్యోగ విజయాలు నాటకం ప్రదర్శించారు.

రెండవరోజున శ్రీ చోడే రంగారావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ మాదానం, వక్కిత, సత్ఫలితాల నివ్వగలదని అధ్యక్షులు చెప్పారు. శ్రీ సి. హెచ్. రంగారావు, శ్రీ సి. హెచ్. విశ్వనాథం. వ్యవసాయ రంగంలో తమ అనుభవాలు తెలిపారు. శ్రీ యస్. ఎల్లారెడ్డి, పశుపోషణ, వ్యాధుల నిరోధం, చికిత్స, గురించి ప్రసంగించారు. జిల్లా ప్రణాళికోద్యోగి శ్రీ అల్లూరి గంగరాజు మాట్లాడుతూ ఆరోగ్య పంరక్షణ విధాలు తెలిపారు.

మూడవరోజున శ్రీ సి. హెచ్. విశ్వనాథం అధ్యక్షతి వహించారు. గ్రామ నాయకులు శ్రమదానం చేశారు. శ్రీ ఆర్. బి. కృష్ణమూర్తి విద్యావ్యాప్తికి మార్గాలు సూచించారు. రాత్రి గ్రామ మహిళా భజనమండలివారి నృత్య ప్రదర్శనలు చేశారు. శ్రీ పి. శ్రీనివాసరావు వందన మర్పించారు.

శానిటరీ మేస్త్రీల మహాసభ

ఆహ్వాన సంఘం

విజయవాడ, జూన్ 2: ఆంధ్రరాష్ట్ర పురపాలక శానిటరీ మేస్త్రీల సంఘ కార్యవర్గం సమావేశమై త్వరలో ఇక్కడ జరుగనున్న చతుర్థ రాష్ట్ర మహాసభలకు ఆహ్వానసంఘం ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ బాయవ అప్పారావు, కార్యదర్శి: శ్రీ తోటి అప్పారావు, కోశాధికారి: శ్రీ టి. యం. అంథోనీదాసు, 11మంది సభ్యులు.

ఆకాశవాణి

శనివారం, జూన్ 7

హైదరాబాదు

(405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత 7 తె. వా. 7-15 జి. మేకా మహన్ సాహెబ్ బృందం: నాదస్వరం 7-45 క. వా. 8 అం. వా. 8-15 కర్ణాటక సంగీత పాఠం 8-30 కర్ణాటక సంగీతపాఠం 8-15 సుగమ సంగీత్.

మ॥ 12-30 చిత్రజగత్ 12-50 మ. వా. 1 వనితావాణి (విజయవాడ నుంచి రిలే) 1-30 చిత్రసీమ 1-50 తె. వా. 2 సుగమసంగీత్ 2-10 ఉ. వా. 2-20 సుగమ్‌సంగీత్ 2-30 వాతావరణ సూచన.

సా॥ 4 బాలానందం 4-30 ప్రసార సమాప్తి 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 తెచ్చిపెట్టుకొన్న గొప్పతనం: ప్రసంగం (విజయవాడనుంచి రిలే) 7-40 విరామ సంగీతం 7-45 ఉరూ ప్రసంగం 8 ఆంగ్లప్రసంగం 8-15 సంస్కృతి కార్యక్రమం 8-30 ఆకాశవాణి వారా సమీక్ష (ఆంగ్లం) 8-40 వాద్యబృందం 8-45 గీతావళి 9 అం. వా. 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుంచి రిలే) 11 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసారతరంగిణి 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 రాజా జగన్నాథదేవ్ వర్మ: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 వనితావాణి 1-30 శాస్త్రీయ సంగీతం 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 బొమ్మరిల్లు 2 వాతావరణసూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 తెచ్చిపెటుకొన్న గొప్పతనం 7-40 విరామ వాద్య సంగీతం 7-50 వార్తావాహిని 6 రాజా జగన్నాథదేవ్ వర్మ: వయొలిన్ 8-30 ఆకాశవాణి వార్తానివేదిక (ఆంగ్లం) 8-40 సుగమ సంగీతం 9 అం. వా. 9-15 హేవ్యవల్లరి 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుంచిరిలే) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-50 భాగవతం 6-55 కార్యక్రమ వివరణ (తమిళం) 7 తుదిప్పాడల్ గళ్ (తిరుచ్చినుంచి రిలే) 7-10 వాతావరణ సూచన (తమిళం) 7-15 తె. వా. 7-30 ఎల్. కృష్ణన్.

మ॥ 1 సుశీలా అచ్యుతరామన్ 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తె. వా. 2-10 ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయొలిన్ 8 వాతావరణ సూచన.

సా॥ 5-30 వి. మీనాక్షి 6-05 ప్రాంతీయ వార్తలు (తమిళం) 6-15 ఎల్. కృష్ణన్ 6-45 వి. మీనాక్షి 7-30 తమిళ నాటిక 8-30 పి. ఎస్. రాఘవరావు 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ

తాత్కాలిక పంచాయతీ సమితుల ఏర్పాటు

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం హర్షం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 8: ప్రజల అభిప్రాయాలకూ, పరిపాలనా నిర్వాహకులకు మధ్య సహకార సయోధ్యతలను పెంపొందించే పంథాగా గ్రామ పంచాయతీ కేంద్రంగా, పటిష్టమైన ప్రజాస్వామిక పరిపాలనా నిర్వహణ వ్యవస్థను రూపొందించడానికి వీలుగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న ప్రాంతాలలో తాత్కాలిక పంచాయతీ సమితులను ఏర్పాటు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించినందుకు నిన్నటి సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సంతోషం ప్రకటించింది. తీర్మానంలో ఇంకా ఇట్లా ఉన్నది: "ప్రజాస్వామ్యాన్ని పటిష్టంచేసే, పరిపాలనా నిర్వహణ విధానంలో వికేంద్రీకరణ పద్ధతిని ప్రవేశపెట్టే పదక్షేపాలలో ఇది యింకొకటి. ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలద్వారా చిరకాల వాంఛితమైన పంచాయతీ రాజ్యం అనే ఆశయం నెరవేరనున్నది. పరిపాలనా నిర్వహణలో చాలా ముఖ్యమైనదైన యీ మార్పును కాంగ్రెసువారు లందరూ గమనించి ఈ కార్యక్రమంలో సమధికోత్సాహంతో పాలొనాలి. అధికారం ప్రజలకు ఒప్పచెప్పే కార్యక్రమాలలో ఇది చాలా ముఖ్యమైన మార్పు. జూలై మొదటి తేదీనుంచీ రాష్ట్రంలోని ఇరవై జిల్లాలలోనూ ఇరవై అభివృద్ధి కేంద్రాలలో ఈ మార్పే అమలులోకి వస్తుంది. అతి ప్రధానమైనదైన కొత్త వ్యవస్థను గమనించి, అందుకు సంబంధించిన బాధ్యతలను సక్రమంగా నిర్వరించి, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకుకూడా ఈ కార్యక్రమాన్ని విస్తృతం చెయ్యడానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేందుకూ దీనిని జయప్రదం చేయవలసినదిగా ప్రజలందరికీ ముఖ్యంగా అనుబంధ కాంగ్రెసు సంఘాలకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేస్తోంది."

పంటలను ఇప్పటికంటే ఎక్కువగా పండించి, తక్కువ మొత్తాలను నిలవచేసే పథకానికి డబ్బు సమకూర్చి, వచ్చే ఆరు నెలల్లో సమగ్రాభివృద్ధి కార్యక్రమాలలో ఇంకా బాగా ప్రజలను భాగస్వాములు చేయడానికి వినియోగపడే విధి కార్యక్రమాన్ని తయారుచేసి అమలు జరపవలసినదిగా మరొక తీర్మానంలో మండల కాంగ్రెసు సంఘాలకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. తక్కువ మొత్తాలను నిలవచేసే పథకం ద్వారా ఒక్కొక్క మండల కాంగ్రెసు కనీసం రు 1 వెయ్యి అయినా వసూలు చెయ్యాలి. ఒక్కొక్క కార్యదర్శి తన నియోజకవర్గంలో కనీసం రు 1 వెయ్యి, ఒక్కొక్క పార్లమెంటు సభ్యుడు తన నియోజకవర్గంలో కనీసం రు 2 వేలు వచ్చే 6 నెలల్లో ఇందుకు వసూలు చెయ్యాలి.

వ్యవసాయోత్పత్తి, సమగ్రాభివృద్ధి కార్యక్రమాలలో చిన్న నీటి వనరులకు అధికప్రాముఖ్యం ఇవ్వాలని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం అభిప్రాయపడింది. ఇందుకు ఇప్పటికంటే ఎక్కువ డబ్బు కేటాయించి, వీలైనచోట్ల ఈ పనులను మండల కాంగ్రెసు సంఘాలకు ఒప్పగించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఆగస్టు 31 వ తేదీలోగా జిల్లా రాజకీయసభలనూ మండల కాంగ్రెసు సంఘాల సభలనూ జరిపించవలసినదిగా జిల్లా కాంగ్రెసు సంఘాలన్నింటినీ కోరారు.

కాంగ్రెసుసంస్థను పటిష్టం చేసేందుకుగాను కనీసం రు 10 చొప్పున వసూలు చేయవలసినదిగా మండల కాంగ్రెసు సంఘంలో సభ్యులైన ప్రాథమిక కాంగ్రెసు సంఘాల ప్రతినిధులకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. అట్లా వసూలుచేసే డబ్బును కాంగ్రెసు నిధికి పంపిస్తే, అఖిలభారత కాంగ్రెసు సూచనల ప్రకారం వివిధ సంఘాలకూ అడబ్బును కేటాయిస్తారు.

కాంగ్రెసు సంఘాలకూ, రాష్ట్ర ప్రభుత్వానికీ మధ్య ఇతోధిక సయోధ్యతను పెంపొందించేందుకు వీలుగా, అప్పుడప్పుడు రాష్ట్ర మంత్రివర్గాన్ని కలుసుకుని వివిధ సమస్యలనూ, ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధి, తక్కువ మొత్తాలను నిలవచేసే పథకం, సహకారం, చిన్న పరిశ్రమలు, సమగ్రాభివృద్ధి పనులవంటివాటిని చర్చించేందుకు అయిదుగురు సభ్యులతో సయోధ్యతా సంఘాన్ని ఏర్పాటుచేసే అధికారం అధ్యక్షుడికి ఇస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం మరొక తీర్మానం చేసింది.

నర్సరావుపేట తాలూకా కాంగ్రెసు కార్యవర్గం

నర్సరావుపేట, జూన్ 1: తాలూకా కాంగ్రెసు కార్యవర్గానికి ఎన్నికయినవారు: అధ్యక్షులు: శ్రీ బాచిన వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షులు: చతుర్వేదుల చినసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ కనివారపు వెంకట వర్మిరెడ్డి, సహాయ కార్యదర్శి: శ్రీ దూళిపాళ్ల బాపయ్య, సభ్యులు: శాఖమూరి వెంకట దురాప్రసాద్, దివి కోటేశ్వరరావు, గాలి సుబ్బారాయుడు, పయ్యదు సైదు సాహెబుగారలు.

ప్రజారోగ్య సౌకర్యాల విస్తరణ

విశాఖలో జరుగుతున్న కృషి

విశాఖపట్నం, జూన్ 2: ప్రజారోగ్య, నర్సుల శిక్షణ కార్యక్రమాల ద్వారా సాధించిన ఒక ముఖ్య విజయం ఆరోగ్య పరిశీలకుల (హెల్త్ విజిటర్లు) శిక్షణ పాఠశాలను ఇక్కడ ఏర్పాటు చేయడం. భారత నర్సింగ్ మండలి నిర్ణయించిన పాఠ్య ప్రణాళిక నే అనుసరిస్తున్నారు. 1959 ఏప్రిల్ నాటికి మొదటి జట్టు తమ 2½ సంవత్సరాల శిక్షణను ముగించుకుంటుంది.

ఈ శిక్షణ ఉద్దేశాలు ఇవి: ఆంధ్రలో ప్రజారోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా గ్రామాలలో ప్రసూతి, పిల్లల ఆరోగ్యం కాపాడటం, సమాజవికాస, జాతీయ విస్తరణ కేంద్రాలలో జరిగే కార్యక్రమాలతో వీటిని సమన్వయపరచడం, వివిధ రకాల ఆరోగ్య సిబ్బందికి శిక్షణావకాశాలు విస్తరింపజేయడం.

నర్సులు, మంత్రసానుల, కోర్సులలో ప్రజారోగ్యం, పిల్లలవైద్యం, అంశాలు చేర్చారు. కింగ్ జార్జి నర్సింగ్ పాఠశాల అధ్యాపక వర్గంలో ప్రత్యేకంగా నర్సు ట్యూటరునుకూడా నియమించారు. ప్రజారోగ్య కార్యక్రమాల సమన్వయ పథకంలో కింగ్ జార్జి ఆస్పత్రినికూడా చేర్చారు. ప్రసూతి విషయాలలో మంత్రసానులకు తోడ్పడేందుకు "దాయా"ల శిక్షణనిస్తున్నారు.

విశాఖ వైద్యకళాశాలలో పిల్లలకు వైద్య సౌకర్యాల విషయంగురించి బోధనాక్రమం, స్థాయి, పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ సహాయంతో ఒక నిపుణుని నియమించారు. పోస్టుగ్రాడ్యుయేటు డిప్లొమాకోర్సు ఒకటి 1957 మే లో ప్రారంభించారు.

అంతర్జాతీయ బాలల ఆత్యవసరనిధి సంస్థవారు ప్రధానమైన ఆస్పత్రులన్నిటికి రకరకాల పరికరాలు సరఫరా చేస్తున్నారు.

చవటగుంటలో గ్రామ సహాయకుల శిబిరం

చవటగుంట జూన్ 2: కార్వేటి నగరం జాతీయవిస్తరణ సేవాకేంద్రం ఆధ్వర్యాన మే 29 వ తేదీనుంచీ 31 వరకు ఇక్కడ గ్రామ సహాయకులు శిక్షణ శిబిరం ఏర్పాటయింది.

మొదటిరోజున శిబిరంలో ప్రణాళికా శాఖాధికారి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. జిల్లా పంచాయతీల అధికారి పంచాయతీల నిర్వహణనుగూర్చి ఉపన్యసించారు. పాయంత్రి పాంథికవిద్యా ప్రచారకుడు శ్రీ కుప్పరాజు శిక్షణార్థులకు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీ బాలయ్యనాయుడు విస్తరణ ప్రణాళికవల్ల కలిగే ప్రయోజనాలను తెల్పారు. రాత్రి లోకసభ సభాపతి శ్రీ ఎం. ఆనంతశయనం అయ్యంగారు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభికులకు శ్రీ అయ్యంగారు ప్రభుత్వ విధానాలను విశదీకరించారు. రెండవ రోజున వ్యవసాయశాఖ ఉద్యోగి నూతన వ్యవసాయ పద్ధతులను గూర్చి, పనిముట్లను గూర్చీ ఉపన్యసించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణమూర్తి సహకార పరపతి సంఘాల ప్రాముఖ్యాన్ని తెల్పారు. రాత్రి వినోదకార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. మూడవరోజు శ్రీ నరసింహులునాయుడు పశుపోషణ గూర్చి, శ్రీ కాదరవాలి తేనెటీగల పరిశ్రమను గూర్చీ, శ్రీ కుప్పరాజు యువజన సంఘాలను గూర్చీ ప్రసంగించారు.

శిబిర వీడ్కోలు సమావేశంలో శ్రీ టి. నరసింహారెడ్డి "ప్రణాళిక-ప్రజలు" అనే విషయంపై ఉపన్యసించారు. శ్రీయుతులు పి. శివశంకరరెడ్డి, కుప్పరాజు వందన సమర్పణం చేశారు.

ఉండ్రపూడి పంచాయతీ సభ్యుల ఎన్నికలు

ఉండ్రపూడి పంచాయతీకి శ్రీ యమ్. నారాయణరావు, యమ్. వాంచాదయ్యి, బోయిన పూర్ణయ్య, యమ్. అంజయ్య, పి హెచ్. కోటయ్య, యి. వెం. కృష్ణయ్య, బి. సోమయ్యగారలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గుడ్లవల్లేరు పంచాయితీ ఉద్యోగి, ఎన్నికోద్యోగి, శ్రీ నందిశ్వరరావు ప్రకటించారు.

గణపవరం మండల కాంగ్రెసు కార్యవర్గం

గణపవరం, మే 31: ఈ మండల కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశం 28 వ తేదీన జరిగింది. నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు - శ్రీ ఎం. శేషగిరిరావు; ఉపాధ్యక్షుడు - శ్రీ కె. రామన్న; కార్యదర్శి - శ్రీ ఎస్. కృష్ణం రాజు; కార్యవర్గ సభ్యులు - శ్రీయుతులు జె. వెంకట్రామయ్య, వి. సూరిపరాజు, ఎం. ఆదయ్య.

రిపబ్లిక్ వెళ్ళుతూ, ఢిల్లీలో దిగిన నేపాల్ రాజదంపతులకు పాలం విమానాశ్రయం దగ్గర ప్రధాని శ్రీ నెహ్రూ స్వాగతం.



ఖడక్ వాస్ల జాతీయరక్షణ పరిషత్తులో ఉత్తీర్ణులయినవారు రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌కు అభినందన విన్యాసం చేశారు—సర్వ ప్రథమముగా ఉత్తీర్ణులయిన కెప్టెన్ విశోద్ కుమార్ వాసుదేవకు మంత్రి రాష్ట్రపతి సువర్ణ పతకాన్ని బహూకరించారు.

భారత రష్యాలమధ్య విమాన ప్రయాణ ఒప్పందం: భారతదేశం తరఫున శ్రీ యం. యం. ఫిలిప్, రష్యా తరఫున శ్రీ పి. యఫ్. జగరెవ్, ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు చేశారు.

బారువలోని పీచు పరిశ్రమ పాఠశాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల సందర్శించారు.

భూమి అదాయానికి గరిష్ఠ పరిమితి

ప్రజా సోషలిస్టుపార్టీ విమర్శ

హైదరాబాదు, జూన్ 3: పాలుకు రు 5,400 నికరాదాయం వచ్చేభూమిని భూ వసతికి గరిష్ఠపరిమితిగా నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించడం భూములులేని వ్యవసాయదారులకు అన్యాయంచేయడమే అవుతుందని రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గం ఒక తీర్మానంలో విమర్శించింది. ఆదివారం జరిగిన ఈ సమావేశానికి శ్రీ ఎస్. బి. గిరి అధ్యక్షతన వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించిన భూమి సంస్కరణలపై సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో ఇట్లా ఉన్నది:

"పాలుకు రు 5,400 నికరాదాయం వచ్చేభూమిని గరిష్ఠ భూవసతి ప్రమాణంగా నిర్ణయిస్తే పంపిణీ చెయ్యడానికి భూమియేమీ లభించదు. భూ వసతి వివరాలను తెలియజేయవలసినదిగా కోరుతూ జారీచేసిన ఆర్డినెన్సువల్లా, ఇప్పుడు సంకల్పించిన గరిష్ఠ భూవసతి ప్రమాణంవల్లా భూస్వాములు తమ భూములను పంపిణీచేసి చేతులు మార్చేందుకు అవకాశం ఏర్పడింది. భూస్వాములకు అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఇటువంటి చాటివల్ల విశదమవుతోంది. ప్రజాశీకల నిర్ణాయక సంఘం సూచించినట్లు పాలుకు రు 3,600 నికరాదాయం వచ్చే భూమిని భూవసతి గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించాలి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఆందోళన సాగించవలసినదిగా రాష్ట్రంలోని రైతులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము."

రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో వర్షాలు కురవనందుకు ఆందోళన ప్రకటించి, ఆ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి సహాయ కార్యక్రమాలు ప్రారంభించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూమిశిస్తు మినహాయింపు సౌకర్యం ఇవ్వవలసినదిగాను కోరారు. కేవలం కాంగ్రెసు పక్షానికి సంఖ్యాబలం చేకూరలేదనే కారణాననే తెనాలి పురపాలక సంఘాన్ని రద్దు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించినందుకు మరొక తీర్మానంలో ఆక్షేపణ తెలియజేశారు.

ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికులు సమ్మెచేసే సంకల్పాన్ని సమర్థించి, హనుమంతరావు సంఘం నిఘా దళాలను వెంటనే ప్రచురించి అమలు జరపవలసినదిగా మరొక తీర్మానంలో కోరారు.

రాయలసీమ స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి శ్రీ జి. సి. వెంకన్ననూ, ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి శ్రీ సి. మాధవ రెడ్డినీ, దక్షిణ తెలంగాణా స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి శ్రీ ప్రతాపలింగంనూ రాష్ట్ర ఎగువసభ ఎన్నికలో బలపరచవలసినదిగా ఆయా నియోజక వర్గాల వోటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఖర్చులతగ్గింపు సంఘం

హైదరాబాదు, జూన్ 3: ఖర్చుల తగ్గింపు సంఘం 1959 అక్టోబరు ఆఖరు దాకా అధికారంలో ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

వర్తక గుమాస్తాల పిల్లలకు ఉచిత విద్య

విజయనగరం సంఘం విజ్ఞప్తి

విజయనగరం, మే 31: వర్తకగుమాస్తాల జీవిత పరిస్థితులు, వాన్‌గార్డెడ్ ఉద్యోగుల జీవిత పరిస్థితులకంటే ఏ విధంగానూ సంతృప్తికరంగా లేనందున వీరి పిల్లలకుకూడా స్కూలుఫైనల్ వరకు ఉచితవిద్యా సౌకర్యాలు లభింపజెయ్యాలని పట్టణ వర్తక గుమాస్తాల సంఘం ఇటీవల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం 14 వ వార్షికోత్సవం పార్లమెంటు సభ్యుడు శ్రీ జె. వి. కె. బల్లభరావు అధ్యక్షతన జరిగింది. గుమాస్తాలు తమ కష్టనష్టాలనుగూర్చి ఉపన్యసించారు.

ఫ్యాక్టరీ కార్మికులకు వలె వర్తక గుమాస్తాలకుకూడా ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని వర్తింప జెయ్యాలనీ, ఆరు మాసాలు పనిచేసిన ప్రతి గుమాస్తాను ఖాయంఅయిన ఉద్యోగిగా పరిగణించాలనీ, వారు పనిచేస్తున్న కాలంలో మరణించినా, యజమానులు ఉద్యోగంలోంచి తొలగించినా, వారి కుటుంబాలకు పరిహారం ఇప్పించేందుకు వీలుగా చట్టాన్ని సవరించాలనీ, హైదరాబాదు వర్తక గుమాస్తాల చట్టాన్ని రాష్ట్రమంతటా అమలు చెయ్యాలనీ సంఘం కోరింది.

సంఘ నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు- శ్రీ జె. ఎస్. రామారావు, కార్యదర్శి- శ్రీ జె. సదాశివరావు, సహాయ కార్యదర్శులు- శ్రీయుతులు బి. వీరాస్వామి, సుధీర్వరావు, కోశాధికారి- శ్రీ జె. కామేశ్వరరావు.

వెజళ్లవారి లంకలో సేవకసమాజ శిబిరం

రేపల్లె, మే 31: తాలూకా భారత సేవక సమాజం ఆధ్వర్యాన వెజళ్ళవారి లంకలో ఏర్పాటైన విద్యార్థి, యువ జనశిక్షణ శిబిరానికి 29 వ తేదీన జిల్లా కలెక్టరు అంతరంగిక సలహాదారుడు శ్రీ ఆర్. రామమూర్తి ప్రారంభోత్సవం జరిపారు.

పథిక శాసనసభ్యుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. తహశీల్దార్ శ్రీ ప్రకాశరావు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. శ్రీ రామారావు తమ ప్రారంభోపన్యాసంలో విద్యార్థులు పార్టీ రాజకీయాలలో చిక్కుకుని మనస్సులను కలుషితం చేసుకోరాదనీ. ఇలాంటి శిబిరాలలో శిక్షణ పొంది ఉత్తమపౌరులుగా తయారుకావాలనీ హితవుచెప్పారు. కుల, మత, వర్గాలకు చోట ఇవ్వకుండా ప్రతివారు సేవాభావాన్ని అనవరచుకుని, దేశపురోభివృద్ధికి తోడ్పడాలని శ్రీ ఎన్. ఇన్నయ్య విజ్ఞప్తిచేశారు. శ్రీ ఎస్. రామకృష్ణయ్య సమాజ కర్తవ్యాన్ని, సభ్యత్వముల సమాజ ఆశయాలను వివరించారు. శ్రీ పి. వెంకటరత్నం కార్యదర్శి నివేదికను అందజేశారు.

హైదరాబాదు, జూన్ 3: 1955 హైదరాబాదు పురపాలక సంఘాల చట్టం ప్రకారం తమ తమ వార్డులలో జనన మరణాలను నమోదుచేసే ఉద్యోగులుగా వ్యవహరించే అధికారం సీనియర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు హైదరాబాదు నగర పాలక సంఘం కమీషనరు ఇచ్చారు.

కిర్లోస్కర్
(1888 లో స్థాపింపబడినది)

ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్

కిర్లోస్కర్ పంపింగ్ సెట్లు, ఇండ్లకు, వ్యవసాయమునకు పరిశ్రమలకు విరివిగా ఉపయోగించండి తృప్తికరముగా పనిచేయుచుండుటయే వాటి నాణ్యమునకు తార్కాణము అందమైన శాస్త్రీయ పద్ధతితో తయారు చేసిన నమూనాగలిగి ఏండ్ల తరబడీ ఎటువంటి యిబ్బందులూ కలుగ శేయకుండా పనిచేస్తాయి. నిర్వహించుట సులభం. ధర సరసం. మీ అవసరాలకు సరిపోయే సైజులో కొనుగోలు చేసి ఎక్కువ పంటను పండించండి.



కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి (సౌత్ నెక్టా)

అంధ్రప్రదేశ్ ప్రధాన నగరంలోని డిపోలేట్సు ఆఫీసు: మెసర్సు కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 4-5, గుర్రాజభవన్ 111, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

పేన్‌లను గురించి వివరములు



భారతీయ పేన్‌లలో మనగలది నెమలి కన్నుల నగిషీ వినన కర్ర. ఇది పూర్వకాలము నుండియు దేవుళ్లను, రాజులను గౌరవించుటకు ఉపయోగించబడు చున్నది. ప్రతి ఉత్సవ సమయ మందున్నూ నెమలి కన్నుల నగిషీ వినన కర్ర ప్రాముఖ్యంగా వాడబడుతూ వుంటుంది.

మీ కళాభిరుచి శ్రేష్ఠమైనవి కాజాలవు.

Kassels
కాసెల్స్ ఎయిర్‌మాస్టర్
అతి నూతన సమూనా-పనిచేయుటలో శ్రేష్ఠమైనది.
మేకవెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్.
పి. ఒ. బాక్సు నం. 156, న్యూ ఢిల్లీ.
ఫ్యాక్టరీలు: పూనా, ఢిల్లీ.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: రేడియో లాంప్ వర్క్స్ లిమిటెడ్, బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు • కాన్పూర్ • ఇందోర్.

మద్రాసు బ్రాంచి: 330, తంబుచెట్టివీధి.

పుష్పమువలె...

రెక్సోనా సబ్బులో నున్నట్టి కేడిల్—ఒక ప్రత్యేక నూనెల మిశ్రమము—చర్మమును పోషించి, మీ సహజ సౌందర్యమును బయల్పరచును.

ఇది ఒక్కటే కేడిల్‌తోగూడియున్న టాయ్‌లెట్ సబ్బు

BP. 152-X52 ఇ

గంటల పంచాంగం

శ్రీ విలంబనామ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
1958 సం॥ జూన్ 6 శుక్రవారం
సు॥ పంచమి 20-46 శ్రవణం 28-4
వర్జ్యం రా 8-21 ల 5-4 సు.
బ॥ షష్ఠి జూన్ 7 శనివారం
శ॥ షష్ఠి 21-46 ధనిష్ఠ 24-47
వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒడుదేయని యొనరించిని
వరవర యప్రియము తన మనంబున కగు దా
నొందుట నవి పేయుటకిని
పరాయణము పరమధర్మపథములు సెల్లన్
(మహాభారతము)

శ్రీ విలంబనామ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
శుక్రవారం

ధాన్యం ధరలు

ధాన్యం ధరలు ఆకర్షణీయంగా లేనప్పుడు అధికోత్పత్తికి ప్రజలను ప్రభుత్వం ఒత్తిడి చేయలేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్పష్టంచేశారు. దక్షిణ ప్రాంతం బియ్యం మండలి ఏర్పాటు ఆంధ్ర రైతులకు లాభదాయకంగా లేదని, ఈ మండలి యేర్పడిన తరువాత రాష్ట్రంలో ధరలు పడిపోయినవని, శ్రీ సంజీవరెడ్డి చెల్లడించారు. ధాన్యంధరలను పెంచాలని రాష్ట్రప్రభుత్వం యింతవరకూ కేంద్రప్రభుత్వానికిచేసిన విజ్ఞప్తులు ప్రయోజనపడలేదు. ధరలను పెంచడం సాధ్యంగాదని కేంద్రప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖా మంత్రి ఇదివరకే స్పష్టంగా ప్రకటించారు. అయినప్పటికీని ఈ విషయం గురించి తిరిగి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అనుకుంటున్నారు. ఇప్పటికంటే ధరలు ఆకర్షణీయంగా లేకపోతే ఉత్పత్తి తగ్గే ప్రమాదం వున్నదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిస్తున్నారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తిని వృద్ధిచేయడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ప్రణాళికా సంఘము ఏడెనిమిది సంవత్సరాలుగా కృషిచేస్తున్నవి. సాగులోవున్న భూమిని హెచ్చించడానికి ఎంతో డబ్బు ఖర్చుచేసి కొత్త జలాశయాలను నిర్మించడం జరిగింది. ఆహారసమస్య మాత్రం పరిష్కారం కాలేదు. విదేశాలనుంచి ఆహార ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటూనే వుండవలసివచ్చినది. ఏడెనిమిది సంవత్సరాలుగా ఉత్పత్తిని పెంచడానికి తీసుకుంటున్న చర్యలు ఫలించకపోవడానికి కారణాలు తెలుసుకొనడానికి కేంద్రప్రభుత్వం గాని, ప్రణాళికాసంఘంగాని ప్రయత్నించలేదు. పూర్తి అయిన జలాశయాలక్రింద సాగు కావలసిన భూమి పూర్తిగా ఎందుకు సాగు కావడంలేదో తెలుసుకొనడానికి ఈ మధ్యనే కేంద్రప్రభుత్వం ప్రయత్నంచేస్తున్నది. దేశం అంతటా భూమి సంస్కరణలు అమలుజరిగితేగాని వ్యవసాయోత్పత్తి పెరగదని ప్రణాళికా సంఘము, కేంద్రప్రభుత్వము భావించడంవల్ల అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమౌతున్నవి. అసలు ఆశయం మాత్రం సిద్ధించడంలేదు.

పండించినధాన్యానికి న్యాయమైన ధర లభించకపోవడంవల్ల అధికోత్పత్తికి ప్రజలను ఒత్తిడి చేయడం సాధ్యంగాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అభిప్రాయం సహేతుకమైనది కూడా. భూ సంస్కరణలవల్ల ఎంతభూమి స్వంత సేద్యానికి వుంటుందో, ఎంత భూమి పోతుందో స్పష్టంగా తెలియని పరిస్థితులలో పట్టాదారులు భూసారాన్ని హెచ్చించడానికి, తద్వారా పంటను అధికం చేయడానికి ఉత్సాహంతో కృషి చేయరు. భూసంస్కరణల 'ఉద్యమం' ప్రారంభం కాక పూర్వం ఎకరంలో ఎంతపంట పండుతూవచ్చిందీ, ఆ తరువాత ఎంతపంట పండుతున్నదీ ప్రణాళికా సంఘం తెలుసుకుంటే, భూసంస్కరణలను అమలు చేయడంద్వారా వ్యవసాయోత్పత్తి అధికంకాదని గ్రహింపగలరు.

రాష్ట్రప్రభుత్వాలు గాని, కేంద్రప్రభుత్వం గాని, ప్రణాళికాసంఘంగాని భూమిసమస్యలను సమగ్రంగా పరిశీలింపలేదు. భూసార సంరక్షణకార్యక్రమం అమలుకు కమతాలు పెద్దవిగా వుండడం ఎక్కువ అనుకూలం. అదేవిధంగా సహకార సాగుపద్ధతులను ప్రవేశపెట్టడానికి పెద్ద, పెద్ద కమతాలు ఎక్కువ ప్రయోజనకరంగా వుంటవి. క్రమంగా సహకార సాగు విధానాలను అమలు చేయ దలచినప్పుడు స్వంతకమతాల విస్తీర్ణానికి పరిమితిని నిర్ణయించవలసిన అవసరంగాని, పట్టాదార్లకు, కౌలుదార్లకూ ఉండవలసిన సంబంధాలను నిర్ణయిస్తూ శాసనాలు చేయవలసిన అగత్యంగానిలేదు. అధికోత్పత్తి కార్యక్రమాలు అనుకున్నట్లు, ఆశించినంతగా సఫలంకాకపోవడానికి గల కారణాలను తెలుసుకొని, అటుతరువాత సంస్కరణల విషయం విచారించితే అన్ని సమస్యల పరిష్కారానికి స్థిరమైన, సమగ్రమైన పథకాన్ని రూపొందించవచ్చును. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ధాన్యం ధరల విషయంతో బాటు, ఈ విషయాలనూ కేంద్రప్రభుత్వంతో చర్చిస్తారని ఆశిస్తున్నాము.

ఎగువ సభకు కాంగ్రెసు అభ్యర్థులు

శాసనసభ నుంచి

హైదరాబాదు, జూన్ 5: రాష్ట్ర శాసన సభనుంచి ఎగువసభ ఎన్నికల సందర్భంలో ఈ కింది వారిని కాంగ్రెసు అభ్యర్థులుగా నిలబెట్టాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం నిర్ణయించి, జాబితాను కేంద్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం ఆమోదానికి పంపించిందని తెలిసింది. (1) శ్రీ చీటి పరశురామ్ నాయుడు (2) శ్రీ గుడివాడ అప్పలస్వామి (3) శ్రీ మంతెన సుబ్బరాజు (4) శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు లేదా విజయనరసింహరాజు (5) శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (6) శ్రీమతి భారతీదేవి రంగా (7) శ్రీ దామెర రమాకాంతిరావు (8) శ్రీ షేక్ గాలీబ్ (9) శ్రీ పసుపులేటి సిద్ధయ్య నాయుడు (10) శ్రీ సీతారామయ్య (కడపజిల్లా) (11) శ్రీ విలియమ్స్ (చిత్తూరుజిల్లా) (12) శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి (13) శ్రీ జె. ఎస్. నాగిరెడ్డి (అనంతపురంజిల్లా) (14) ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు, (15) శ్రీ వి. బి. రాజు (ప్రణాళికలశాఖ మంత్రి) (16) శ్రీ ఎన్. వి. జగన్నాథం (హరిజన) (17) శ్రీ ఎమ్. నారాయణరెడ్డి (నల్లగొండ) (18) శ్రీ ఆర్. ప్రతాపరెడ్డి (కుషాబూబ్ పురం జిల్లా) (19) శ్రీ భోజారెడ్డి (హైదరాబాదు జిల్లా) (20) ఫెయిజ్ ఉన్నీసా బీగం (హైదరాబాదు నగరపాలక సంఘం సభ్యురాలు) ఇదివరకటి కృషిక్ లోక్ పార్టీ నుంచి మరొక అభ్యర్థిని తీసుకుంటారు.

ఎగువసభకు పోటీచేయడానికి ఒక దశలో శ్రీ వల్లూరి బసవరాజు అంతా ఇష్టం చూపించినందున శ్రీ జె. వి. నరసింగరావు పేరు ప్రస్తావనకు వచ్చింది. ఆ అభ్యర్థి నిర్ణయాన్ని శాసనసభా కాంగ్రెసు నాయకుడి నిర్ణయానికి వదలేశారు. జహీరాబాద్ ఎగువసభ నాయకుడుగా శ్రీ వల్లూరి బసవరాజు ఎన్నికవుతారని. ఎగువసభ అధ్యక్షుడుగా శ్రీ మాడపాటి హనుమంతరావు ఎన్నికవుతారని అంటున్నారు.

ఈ అభ్యర్థుల జాబితాను కేంద్ర కాంగ్రెసు ఎన్నికలసంఘంవారి ఆమోదంపంపి చేయించే సందర్భంలో అవసరమైతే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ఢిల్లీకి వెళ్ళవచ్చును.

బర్మాలో 15 మంది మంత్రుల రాజీనామా

నుచేక్రొత్త ప్రభుత్వం ఏర్పాటు

రంగూన్, జూన్ 4: బర్మా మంత్రివర్గంనుండి నేడు 15 మంది మంత్రులు రాజీనామా చేశారు. రాజీనామా ఇచ్చినవారిలో ఇద్దరు ఉపప్రధానులు కూడా ఉన్నారు. ఇరవైమంది మంత్రులలో శ్రీను నేటిరాత్రి క్రొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు.

ఉపప్రధానులు శ్రీ బాస్వే, శ్రీ వ్యాసైయన్‌లకు, ప్రధాని శ్రీనుకు విభేదాలు వచ్చాయి. ఈ విభేదాల వల్లనే వీరు రాజీనామా ఇచ్చారు. శ్రీనుపై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని పరిశీలించేందుకు రేపు పార్లమెంటు అత్యవసర సమావేశం జరుగుతోంది.

శ్రీను క్రొత్తగా ఏర్పాటుచేసిన ప్రభుత్వంలో ఐదుగురు క్రొత్తవారున్నారు. క్రిందటి మంత్రివర్గంకన్నా క్రొత్తమంత్రివర్గం సంఖ్య పది తక్కువ. క్రొత్తవారిలో ముగ్గురు అరకనీస్ పార్టీకి చెందినవారు. ఈవర్గం శ్రీనును సమర్థించాలని నిన్న నిశ్చయించింది.

క్రొత్త మంత్రులు ఐదుగురు వీరు: కరెన్ రాష్ట్ర వ్యవహారాల మంత్రి పాలులు, కచిన్ రాష్ట్ర వ్యవహారాల మంత్రి పాదువాజాలిన్ ఆర్థిక మంత్రి క్వోమిన్, న్యాయ వ్యవహారాలమంత్రి మాంగ్ క్వాజాన్' పునరావాస శాఖా మంత్రి ఉ లేకియాంగ్.

క్రొత్త ప్రభుత్వంలో శ్రీను రక్షణ, జాతీయ ప్రణాళికశాఖలను తీసికొన్నారు. విదేశాంగ శాఖను ఉపప్రధాని సాబోఖున్ చేకియోను ఇచ్చారు. మరో ఉపప్రధాని థాకిన్ తిన్ పు సాంఘిక సంక్షేమ, భూమి జాతీయ, పారిశ్రామిక శాఖలను ఇచ్చారు.

అధికారపక్షమైన ఫాసిస్ట్ వ్యతిరేక పక్షంలో శ్రీనుకు, శ్రీ బాస్వే ప్రభృతులకు విభేదాలు వచ్చాయి. శ్రీనుపై పార్లమెంటులో విశ్వాస రాహిత్య తీర్మానాన్ని శ్రీ బాస్వే ప్రతిపాదిస్తున్నారు. దీనిపై సోమవారం నుండి మూడురోజులు చర్చ జరుగుతుంది. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు శ్రీ బాస్వే రేపు పార్లమెంటును అనుమతి కోరతారు.

15 మంది మంత్రులతో పాటు 22 మంది పార్లమెంటరీ కార్యదర్శులు కూడా నేడురాజీనామా ఇచ్చారు.

పార్లమెంటులో ప్రధాని శ్రీనుకు గెలుపు తప్పదనీ ఐతే ఉభయపక్షాల మధ్య అత్యంత స్వల్పతేడా మాత్రమే ఉంటుందనీ అనుకుంటున్నారు.

నుకు 129 మందిసమర్థన

ప్రధాని శ్రీనును సమర్థించాలనే పత్రంపై 129 మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేశారని తాజాగా అందిన సమాచారం వల్ల తెలుస్తోంది. పార్లమెంటు సభ్యుల సంఖ్య, సభాపతితోసహా 248.

ప్రస్తుతం జాతీయ సమిష్టి సమాఖ్య సభ్యులు ఇద్దరు నిర్బంధంలోఉన్నారు. రేపు పార్లమెంటు చర్చలో పాల్గొనేందుకు వీరికి న్యాయమూర్తులు అనుమతి ఇచ్చారు. ప్రజారక్షణ చట్టం ప్రకారం ఒకసభ్యుని, జేలు విడిచి పారిపోవానని మరొకరిని అరెస్టు చేశారు.

ఆరువారాల క్రితం దేశీయాంగ మంత్రి థాకిన్‌థాకీంను ప్రభుత్వం నుండి తొలగించి, ఆయనను శ్రీను దేశం చేసికోవడంతో పార్టీలోని విభేదాలు బహిరంగమయ్యాయి. వ్యవసాయశాఖా మంత్రిగా ఉన్న థాకిన్ దున్‌ను పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడంలో కూడా విభేదాలున్నాయి. ఈయనను పార్టీ కార్యదర్శి పదవినుండి తొలగించాలని శ్రీ బాస్వే పట్టుపట్టారు.

ఉభయ పక్షాలనుండి వచ్చిన అధికార వార్తలనుబట్టి శ్రీను 12 ఓట్ల బలంతో నెగ్గుతారని తెలుస్తోంది. ఐతే ఈయన జాతీయ సంయుక్త సమాఖ్య మద్దతును కోరాలంటున్నారు.

పార్లమెంటును రద్దుచేసి, క్రొత్త ఎన్నికలు జరిపించవలసిందని అధ్యక్షుడు శ్రీ విన్‌మూంగ్‌కు ప్రధాని శ్రీను శుక్రవారం చెప్పుకలరని పరిశీలకులు జ్ఞప్తి విస్తున్నారు.

కొత్తరాష్ట్రాల గెజెటెడ్ ఉద్యోగులు

కేంద్రసలహా సంఘం ఏర్పాటు

త్రివేండ్రం, జూన్ 4: రాష్ట్రాల పునర్నిర్మాణం పలితంగా గెజెటెడ్ ఉద్యోగుల కేటాయింపు విభేదం సంబంధించి ఉత్పన్నమయ్యే సమస్యలలో కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చేనిమిత్తం భారత ప్రభుత్వం ఒక కేంద్ర సలహా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సంఘానికి యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ అధ్యక్షుడు అధ్యక్షుడుగానూ రాజ్యసభ సభ్యుడు శ్రీ వి. ఎన్. నరూ, న్యాయశాఖ కార్యదర్శి సభ్యులుగా వుంటారు.

రాష్ట్ర ఉద్యోగులలో గెజెటెడ్ హోదావారిని నూతన రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్ మదరాసు రాష్ట్రాల మధ్య పంచి, విభేదంచేసే విషయమై ఈ సంఘం కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇస్తుంది.

భూమి సంస్కరణలు

వ్యవసాయమంత్రి అభిప్రాయాలు

హైదరాబాదు, జూన్ 4: భూమి సంస్కరణల ఫలితంగా ఇప్పటికంటే ఎక్కువపంటలు పండకపోగా, పంటలు తగ్గేఅవకాశం ఉన్నదని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి అభిప్రాయ పడుతున్నారు.

పత్రికల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా భూమిసంస్కరణల పేరున భూమిని ముక్కలు ముక్కలు చేస్తే భూవసతి ప్రమాణంతగ్గి భూమిపై రైతులకు విశ్వాసకలుగు తగ్గిపోవచ్చని వ్యవసాయమంత్రి అన్నారు.

చాలామందిఉన్న కుటుంబం చాలా ఇబ్బందిపడవలసి వస్తుంది కనుక భూమి సంస్కరణల ముసాయిదా బిల్లులో పంకల్పించిన సాలుపరి నికరాదాయం రు 5,400 గరిష్ఠ భూవసతి ప్రమాణం చాలా తక్కువని, తాను అభిప్రాయ పడుతున్నట్టు కూడా మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. ఒక రిదరు పిల్లలున్న కుటుంబానికయితే ఈ ఆదాయం బాగానే ఉంటుందన్నారు. ఏమైనా కుటుంబ పరిమితి నిర్ణయం జరిగి తేలేప్పటి ఆదాయానికి పరిమితి నిర్ణయించే పద్ధతి అంత సమంజసంగా కనపడడం లేదన్నారు.

ఇతరరకాల ఉత్పత్తిదారుల ఆదాయానికి పరిమితి అనేదేమి నిర్ణయించకుండా ఒక్క వ్యవసాయదారుల ఆదాయానికి మాత్రమే పరిమితిని నిర్ణయించడం విపత్తి చూపించడమే అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితులలో భూమి సంస్కరణలవల్ల ఉత్పత్తి చెరుపు కలుగుతుందనీ, జవాబాలే వ్యవసాయదారులే అధిక సంఖ్యాకులైన దేశంలో సంపదను ఎక్కువ చెయవలసినసమయంలో ఇటువంటి సంస్కరణలను అమలులోకి తీసుకురావడం వాంఛనీయం కాదన్నది అందరికీ తెలిసిన సంగతేనని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "కాలం గడచినకొద్దీ వ్యవసాయదారులు తమ పిల్లలకు విద్య చెప్పించుకోలేని స్థితిలోకూడా వస్తుంది కనుక హరిజనులకూ, ఇతర వెనుకపడిన తరగతులకూ ఇస్తున్న సౌకర్యాలైనా వ్యవసాయదారులకు అధికారంలో ఉన్నవారు ఇస్తారని ఆశిస్తున్నాను."

వాస్తవానికి ఫలసాయంలో వ్యవసాయ ఖర్చులుపోగా రైతులకు మిగిలేది చాలా తక్కువకాగా మొత్తం ఆదాయంలో పగం నికరాదాయంగా మిగులుతుందని లెక్క వేయడం శాస్త్రీయం కాదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. అవిధక్త మదరాసు కేంద్రప్రభుత్వ ఉద్యోగులు జరిపిన పరిశీలనలను ఉదహరించి మణుగు ఆహారధాన్యాలను పండించడానికి రైతు రు 10 దాకా ఖర్చు చేయవలసి ఉంటుందని వారు తేల్చారనీ, ప్రభుత్వం సేకరించిన ధాన్యానికి మణుగుకు రు 9-14-0 చొప్పున ఇచ్చారనీ, అంటే మణుగుకు 2 అణాలు రైతు నష్టపడవలసి వస్తుందని మంత్రి వివరించారు. శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు జరిపించి, నికరాదాయం మదింపు సందర్భంలో ఖచ్చితమైన ప్రాతిపదికను రూపొందిస్తారని ఆశించారు. ఇంకా ఇట్లా అన్నారు:

"ఒక్క భూవసతికి మాత్రమే గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడం న్యాయం కాదు. రైతులు నిరాశాపూరితి వాతావరణంలో పనిచేయ నవసరం లేకుండా ఇతర ఉత్పత్తులకు కూడా గరిష్ఠ పరిమితిని త్వరగా నిర్ణయించాలి. కంపనీలూ, ఇతరసంస్థలకు కూడా గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం అంతికష్టం కాదు. ఆదాయాలలో విపరీతంగా ఎక్కువ తక్కువలు లేకుండా ఉండడానికి వీలుగా వేతనాలకు కూడా గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలి. ఇవన్నీ జరిగితే భూమి సంస్కరణలంటే వ్యవసాయ దారులకు తిగా దాయే మీ ఉండదు."

"వ్యవసాయ రంగంలో సహకార విధానం అనేదానికి అనేకమంది అనేక అర్థాలు చెబుతున్నారు. ఇంకా ఎక్కువ పంటలు పండించటం మన లక్ష్యం. కనుక ఇప్పటికప్పుడే సహకార వ్యవసాయ విధానం అమలులోకి తీసుకురావడం సాధ్యంకాదు. సహకార వ్యవసాయ విధానం విదేశాల మీదా, ఆ పద్ధతిపట్ల వివిధ రాజకీయ సిద్ధాంతాలూ అవలంబించే వైఖరి మీదా అదంతా ఆధారపడి ఉంటుంది. వ్యక్తులు వారివారి తాహతునుబట్టి విరాళాలు ఇచ్చి, అవసరాల ప్రకారం ఉన్న అవకాశాలను వినియోగించుకోడం అని ఈనాడు సహకారం అనే దానికి అర్థం చెబుతున్నారు. లేదా సమష్టి వ్యవసాయ పద్ధతి. అయితే కావచ్చు. ఏమైనా ఖరీదైన వ్యవసాయ పరికరాలూ, యంత్రాలూ, ఎరువుల సముపార్జన, విత్తనాలూ, క్రిమిసంహారక ఔషధాల వంటివి వ్యవసాయదారులందరికీ లభించేటట్టు చేసేంతవరకూ సహకార వ్యవసాయ విధానం ఉపయోగకరంగానే ఉంటుంది. సహకార వ్యవసాయ విధానం అమలులోకి తీసుకురావడానికి దేశంలో ఇంకా అనుకూల పరిస్థితులు ఏర్పడలేదనుకుంటాను. అది అట్లా ఉండగా భారత దేశ జనాభాలో అధిక సంఖ్యాకులు ఈనాడు కూడా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారు. ఇతరరంగాలలో వృత్తి అవకాశాలు అంతగా లేవు. అందువల్ల దేశంలో పరిశ్రమలు ఇంకా పెంపొందవు. వృత్తి అవకాశాలు ఇప్పటికంటే ఎక్కువ అయ్యేదాకా భూమి సంస్కరణలను అమలులోకి తెచ్చి వ్యవసాయదారులలో నిస్పృహ కలిగించడం వాంఛనీయం కాదు."

హైదరాబాదు చేరువలో గ్రామీణ విశ్వవిద్యాలయం

ఏర్పాటుచేసే కృషి

హైదరాబాదు, జూన్ 4: అమెరికా సాంకేతిక సహాయ సంస్థ సహకారంతో హైదరాబాదు శివార్లలో గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు గల అవకాశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ఇవాళ్ళ పత్రికల ప్రతినిధులతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈ సంగతి చెప్పారు. హైదరాబాదు చేరువలో గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చెయ్యడానికి రు 1 కోటిఅవుతుందని అంచనా వేశారనీ, ఇందుకు అవసరమయ్యే పరికరాలలో ఎక్కువ భాగం అమెరికా సాంకేతిక సహాయ సంస్థ సప్లయిచేస్తుందనీ మంత్రి అన్నారు. హైదరాబాదుకు 7 మైళ్ళల్లోనే రాజేంద్రనగర్ వాడలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసే అవకాశం కనిపిస్తోంది. పశుపోషణ, వ్యవసాయం, గృహ నిర్వహణ శాస్త్రం తిరితిర కళిలలో కూడా శిక్షణ ఇస్తారు.

గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచెయ్యడానికి అవసరమైన శాసనాన్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తయారుచేస్తోందని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. ఈపథకం పైకుదిని నిర్ణయంచేసే ముందు అందుకు సంబంధించిన అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుందని కూడా మంత్రి చెప్పారు.

ధరవరలపట్ల రైతుల అసంతృప్తి

రాష్ట్రంలో ఆహార ధాన్యాలను పండించే భూమి ఇటీవలి సంవత్సరాలలో కొంత తగ్గినట్టు విశదమవుతోందనీ, ధరలపట్ల వ్యవసాయదారుల అసంతృప్తియే దీనికి చాలా వరకూ కారణమనీ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

భారత ప్రభుత్వ విధానాల కారణంగానూ, ఆంధ్రనుంచి ఉత్తరభారతానికి విద్యుత్ ఎగుమతి చెయ్యడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించవలసి వచ్చినందువల్లా ధరలు ఇంకా పడిపోవచ్చునని రైతులు భయపడుతున్నారని ఒక పత్రికకు సమాధానంగా మంత్రి అన్నారు. 1956-57 లో రాష్ట్రం మొత్తంమీద 71,70,000 ఎకరాల్లో ఆహారధాన్యాలు పండించారనీ, 1957-58 లో 69 లక్షల 78 వేల ఎకరాలలో మాత్రమే ఆహార ధాన్యాలు పండించారనీ, వచ్చే సంవత్సరం ఇంకా తగ్గవచ్చుననీ, ఆహారధాన్యాలను పండించడం రైతులు మానేసి వాణిజ్యపంటలు వెయ్యవచ్చునీ మంత్రి వివరించారు.

ప్రభుత్వ ప్రస్తుత విధానాలు తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నవని తన అభిప్రాయంగా చెబుతూ గిట్టుబాటు కాని ఆహార ధాన్యాలకు బదులు తోటలను పెంచడానికి కొంతమంది ఉత్సాహపడుతున్నారని మంత్రి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "ఆహారధాన్యాల ధరల నిర్ణయం ప్రాతిపదికను ఉత్పత్తిదారులకు వివరిస్తున్నమాట నిజమే. కానీ దురదృష్టవశాత్తు కొనుగోలుదారు మాత్రమే ధరలను గురించి ఆందోళనచెంది ప్రజల మనస్సులను కూర్చుతున్నాడు. ఉత్పత్తిదారు నోరెత్తడు. ఆహారధాన్యాలను పండించే భూమి తగ్గడమే వ్యవసాయదారులు చెప్పే సమాధానం. ఉత్పత్తి-ధరలమధ్య సమన్వయవృద్ధి ఇంకా అలవడలేదు కనుక వ్యవసాయదారుల తరపున వాదించేవారు కూడా ఈ సమస్యను జాగ్రత్తగా ఆలోచించడం అవసరం."

"దేశంలో ఇప్పటికంటే ఎక్కువ ఆహారధాన్యాలను పండించాలనే ప్రయత్నాలు చాలా జరుగుతున్నవి. కానీ, ధరలను దృష్టిలో పెటుకొని ఈ సమస్యను ఎవరూ పరిశీలించినట్టు కనిపించదు. నూనెగింజలు, పత్తి, పొగాకు, జనుము వంటి వాణిజ్య పంటల విషయంలో కూడా ఇటువంటి దే జరిగింది. ఏమైనా ప్రణాళికలను రూపొందిస్తున్నవారి ఆశయాలకు అనుగుణంగా దేశంలో పంటలు ఎక్కువ కావాలంటే ధరల స్థితిని శాస్త్రీయంగా పరిశీలించి, ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలు లభించే యేర్పాట్లు చెయ్యడం అవసరం."

సహకార సంఘాల ద్వారా ఎరువుల సప్లయి

"విత్తనాలూ, ఎరువులూ, క్రిమిసంహారక ఔషధాలూ, ఇతర వ్యవసాయ పరికరాల సప్లయి పనిని వ్యవసాయ శాఖ అధికారుల నుంచి సహకార సంఘాలకు ఒప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణమైన ఉత్తరువులు తెలంగాణాలో జారీ అయినవి. ఆంధ్రలో చాలా చోట్ల ఇది వరకే ఈవిధానం అమలులో ఉన్నది. ఇప్పటికంటే ఎక్కువ పంటలను పండించడానికి వీలుగా భూమి సారాన్ని అభివృద్ధిచేసే సమస్యలపై వ్యవసాయశాఖ ఉద్యోగులు ఇతోధిక శ్రద్ధ వహించేందుకు అనుగుణంగా ఈ నిర్ణయం జరిగింది."

ఆరబ్ రిపబ్లిక్‌పై లెబనాన్ ఫిర్యాదు

ఆరబ్‌లీగ్ చర్చల్లో ప్రతిధ్వనిస్తే

జెనీవా, జూన్ 4: ఆరబ్ రిపబ్లిక్‌పై లెబనాన్ చేసిన ఫిర్యాదును గురించి ఆరబ్ లీగ్ జరుపుతున్న చర్చలలో ప్రతిధ్వనిస్తే ఏరడినట్లు కనిపిస్తోంది. తమ అంతరంగిక వ్యవహారాలలో ఆరబ్ రిపబ్లిక్ జోక్యం కలుగచేసికొంటోందనిలెబనాన్ ఫిర్యాదుచేసింది.

ఉభయ పక్షాలవారు తమ వాదనలను తెలిపారు. ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించకపోతే లీగ్ స్వరూపమే ఉండదని ఉభయులూ హెచ్చరించారు. ఈ వివాదాన్ని శీఘ్రంగా లీగ్ పరిష్కరించక పోయినా, సమితి నుండి లెబనాన్ చేసినఫిర్యాదునుఉపసంహరింప చేయలేకపోయినా లీగ్ నుండి తప్పుకోవలసిందని తమ ప్రభుత్వాలకు సలహా ఇస్తామని ఇరాక్, జార్డాన్ ప్రతినిధులు తెలిపారు. ఆరబ్ ఐక్యతత్వాన్ని నిలిపేందుకు లీగ్ నిర్ణయానికి కట్టుబడిఉండాలనికొంతమందిఅన్నారు.

లెబనాన్ ఫిర్యాదును ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధి సయిద్ ఘాహ్మాని త్రోసిపేశారు. తమ దేశంపై జరిగేకుట్రకు లెబనాన్ స్థావరంగా ఉందనికూడా ఆయన అన్నారు.

బీరూట్‌లో నేడు అనేకచోట్ల బాంబులు పేలాయి. తిరుగుబాటుదార్ల ప్రాంతాలపై ప్రభుత్వ విమానాలు దాడిచేశాయి.

దేశంలో పరిస్థితిని చక్కదిద్దాలని లెబనాన్ వాణిజ్య ప్రముఖులుచేసిన ప్రయత్నం విఫలమైంది. ప్రస్తుత ప్రధాని సలీం సోహాల్ ప్రకారమే సైనిక శాఖ ప్రధానోద్యోగి జనరల్ బహీజ్ వాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని తాను చేసిన ప్రతిపాదనను మొదట రాజు అంగీకరించారనీ, కాని తరువాత ఇందుకు అంగీకరించలేదనీవిరు తెలిపారు.

ప్రణాళికా సంఘంలో ప్రధాని సభ్యత్వం

పరిశీలించవలసిందిపార్లమెంటేనని నెహ్రూ

న్యూఢిల్లీ, జూన్ 4: ప్రణాళికా సంఘంలో ప్రధానమంత్రికి సభ్యత్వం ఉండరాదని అందవాల సంఘం చేసిన సూచనను పార్లమెంటే పరిశీలించవలసిందని పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ప్రణాళికా సంఘ అధ్యక్షులుగా ఉన్నారు. తమ సిద్ధాంతాన్ని తాము ఈ సమయంలో వ్యక్తిగతమైన అభిప్రాయాలను తెలియజేయవలసిన అవసరం లేదనీ, దీనిని పార్లమెంటు ప్రణాళికా సంఘం, ప్రభుత్వం పరిశీలించాలనీ ఆయన అన్నారు.

బ్రిటిష్ కామన్స్ సభలలో అనుసరించే విధానం ప్రకారమే మన అందవాల సంఘాన్ని ఏర్పాటుచేసినా, మన దేశంలో ఈసంఘం అనుసరిస్తున్న విధానం వేరుగా ఉందన్నారు. కామన్స్ సభ నిబంధనల ప్రకారం అందవాల సంఘం ప్రభుత్వ విధానాలకు సంబంధించి జోక్యంచేసేలా కూడదు. కాని మన దేశంలో విధానానికి సంబంధించి కూడా ఈసంఘం సిఫార్సు చేసేలా ఉంది. ఈవిషయంలో బ్రిటన్‌ను ఎంతవరకూ అనుసరించాలో పరిశీలించవలసి వుంది.

ప్రాంతీయ సంఘాల రద్దుకు బిల్లు

దేవాదాయ చట్టంలో మార్పు: మంత్రి వివరణ

ఒంగోలు, జూన్ 5: ప్రాంతీయ సంఘాలు రద్దుపరచి, అధికారాలు దేవాదాయశాఖ అసిస్టెంటు కమిషనరుకు అప్పగించి ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా ధర్మాదాయ చట్టం సవరించే నిమిత్తం వచ్చే శాసనసభా సమావేశంలో బిల్లు ప్రవేశపెడుతున్నామని మంత్రి శ్రీభగవంతరావు విలేఖరులకు చెప్పారు. అసిస్టెంటు కమిషనరు ఉండే ప్రతి ప్రాంతంలోను ఒక విద్యుదాంధ్ర కళాలయం ఏర్పాటుచేసే ఉద్దేశం కలదని తెలిపారు.

శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని శ్రీ కాన్యకాపరమేశ్వరస్వామి ఆలయాన్ని మంత్రి సందర్శించారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 5:

పండి	—100 తులాలు—	రు 184-9-0
బంగారం	—తులం—	రు 108-10-0
వెండి	—కిలో—	రు 70-0-0

ఐదో పంచవర్షప్రణాళికతో సంపూర్ణసౌభాగ్యం

నెహ్రూ ఆకాంక్ష: శ్రేయోరాజ్య నిర్మాణం జరగాలని వివరణ

న్యూఢిల్లీ

తూర్పు పాకిస్తాన్ అంటే పాకిస్తాన్‌కు నిర్లక్ష్యం

ముఖ్యమంత్రి అతావుర్రహమాన్ విమర్శ

కరాచీ, జూన్ 4: పాకిస్తాన్ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌ను నిర్దాక్షిణ్యంగాను, సవతిబిడ్డను చూస్తోందని అ తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ అతావుర్రహమాన్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఏర్పడివున్న ఆర్థికమైన దుస్థితికి, కేంద్రప్రభుత్వం యొక్క ఔదాసీన్యమే కారణం అని కూడా ఆయన చెప్పారు.

తూర్పుపాకిస్తాన్ కష్టనిష్ఠురాలను విన్నవించుకొని, తగిన పరిహారాన్ని పుచ్చుకుపోదామన్ శ్రీ అతావుర్రహమాన్, తన ఆర్థికమంత్రి శ్రీ మనోరంజన్ దాస్‌తో సహా ఇక్కడికి మూడురోజుల క్రిందట వచ్చాడు. మూడురోజుల నుంచీ పాకిస్తాన్ అధికారులతో ఈ కష్టనిష్ఠురాలను గురించి మాట్లాడుతున్నాడు. కాని ఇవి అనుకున్నట్లు నడుస్తున్నట్లు కన్పించడంలేదు. "మా కోర్కెలు సెలవిస్తే, నేను రాజీనామా చెయ్యడాన్ని గూర్చి ఆలోచిస్తాను" అని ఆయన అన్నారు.

శ్రీ అతావుర్రహమాన్ అవామీలీగ్ మనిషి. ఇప్పుడు ఈ పార్టీని అధికారంలోంచి త్రోసివెయ్యాలని అంతా చదలు పన్నుతుంది. అందుచేత ఇప్పుడు ఈయన "యుద్ధగీతాన్ని" ఆలపిస్తున్నాడని కొంతమంది రాజకీయవేత్తలు అంటున్నారు. అయితే శ్రీ రహమాన్‌మాత్రం "అది అబద్ధం" అన్నారు.

ఈయన పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలో వారులకు పాకిస్తాన్ సమస్యలు ఇహోందా అన్న ప్రశ్నకూడా వచ్చింది. విశేషరులు శ్రీ నెహ్రూ ఢిల్లీలో అన్న మాటలను ఉటంకించి, "అది నిజమేనా?" అని అడిగారు. శ్రీ అతావుర్రహమాన్ "అది అబద్ధం" అన్నారు.



స్టేన్స్ శుద్ధమైన కాఫీ

స్టేన్స్ పెదవు తేలిక కాఫీ మీకు గారి వారని దర్జాలో కాగా కలిస్తుంది. అది 3 కా. 7 కా. 14 కా. 20 కా. దర్జాలో దొరకును.

ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

కాకినాడ ఏజెంటు: శ్రీ కరిణం వెంకటమంతిరావు, ఈశ్వరదాస్, తిరుమలరావు అండ్ కో., కాకినాడ: విజయవాడ ఏజెంటు: శ్రీ ఎస్. పి. హేచ్. ఇల్లవరాజు, మాన్యు ఫాక్చరింగ్ ప్రతినిధి, బుకింగ్ హాంగేటు పోస్టు, విజయవాడ.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 15.

డివిజనల్ సూపరింటెండెంటు, (వర్క్స్) గుంతకల్లు వారు యీ క్రింద వివరించిన పనులకు వేరువేరుగా నిర్ణయించిన ఫారములలో సీలువేసిన టెండర్లు 1958 జూలై 7 వ తేదీ సోమవారం పా॥ 4 గంటల వరకు దాఖలు చేసికొని, ఆ దినము పా॥ 5 గంటలకు విప్పి పరీక్షించెదరు.

క్రమ నెం.	పని పేరు.	కంట్రాక్టు మూడు నెలలకు విలువ.	చెల్లించవలసిన బయానా మొత్తం.
		రు.	రు.
1.	పంద్యాల సెక్షన్‌లో 285¼ నుండి 823¼ మైళ్ళ వరకు లైనుపొడుగునా తిరుగా కంకర వేయుట.	3,71,700	11,155
2.	ద్రోణాచలం సెక్షన్‌లో 288/0 నుండి 285¼ మైలు వరకు లైనుపొడుగునా తిరుగా కంకర వేయుట.	4,40,000	13,200
3.	బళ్లారి సెక్షన్‌లో కుడతినినుండి గుంతకల్లు సెక్షన్ వరకు లైనుపొడుగునా తిరుగా కంకర వేయుట.	3,62,400	10,875
4.	బళ్లారి అండ్ హగరి మధ్య 207/28 నుండి 208/10 మధ్య క్రాసింగ్ స్టేషన్ వేయుట.	53,400	1,610
5.	పాపినాయకనహాలి అండ్ గడిగనూరు మధ్య 174/24 నుండి 175/0 మైలు మధ్య క్రాసింగ్ స్టేషన్ యేర్పాటు చేయుట.	35,400	1,065
6.	నిరపూరు బంటనహాల్ మధ్య బైదనహాల్ వద్ద 228/6 నుండి 228/18 మైళ్ళ మధ్యగా క్రాసింగ్ స్టేషన్ యేర్పాటు చేయుట. ప్లాగ్ స్టేషన్‌ను, క్రాసింగు స్టేషన్‌గా మార్చుట.	28,400	855
7.	మార్కాపూరు రోడ్-III వ తరగతి వెయిటింగ్ హాలు పెద్దది చేయుట, ప్లాండర్లు లైపు ప్లాట్ ఫారం స్టాల్, రోడీ గూడ్సురూములేర్పాటు చేయుట.	17,260	520
8.	ఆదోని - కంకరబండి సైడువద్ద పల్లములను పూడ్చుట.	15,750	475
9.	గుంతకల్లు-ఒకటవరకం పోలీస్ స్టేషన్ కట్టుట.	21,150	635
10.	గుంతకల్లు డివిజన్‌కు 1-7-58 నుండి 30-6-59 వరకు అవసరమైన పెంకులు, హార్డిన్ బ్లాకులు వగైరాలు సప్లయి చేయుట.	—	500
11.	జోనల్ కంట్రాక్టు-1-7-58 నుండి ఒక పం॥రకు రెండు లేక మూడు పం॥లకు "పి" జోన్ (అరక్కోణం - రేణిగుంట సెక్షన్,) "క్యు" జోన్ (రేణిగుంట-ముద్దనూరు సెక్షన్)కు కావలసిన కంకర ప్రోగుచేసి రవాణా చేయుట.	—	1,000
12.	జోనల్ కాంట్రాక్టు-1-7-58 లేది నుండి ఒక పం॥, రెండు లేక మూడు పం॥లకు "ఐ" జోన్ (హోస్పేట-కొత్తూరు మరియు గూండ రోడ్-సమ్మాల్లి సెక్షన్‌లు)లకు అవసరమైన పనులు చేయుట, సామగ్రి, కూలీలు సప్లయి చేయుట	—	1,000

టెండరు ఫారములు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) గుంతకల్లు వారి ఆఫీసు నుండి పొందవచ్చును. 1 వ నెంబరు నుండి 9 వ నెంబరు వరకు ఫారము 1 టికి రు. 10/- వంతునను, 10 వ నెంబరునుండి 12 వ నెంబరు వరకు ఫారము 1 టికి రు. 5/- వంతునను డివిజనల్ పే-మాస్టర్, గుంతకల్లు లేక దక్షిణ రైల్వే మీద యే సేవన్‌మాస్టర్ గారికిగాని చెల్లించి పొందిన రశీదు దాఖలుచేసి ఫారములు పొందవలెను.

టెండరు ఫారములు పొందుటకు ఆఖరు తేదీ } 1958 జూలై 8 వ తేదీ గురువారం మ॥ 3 గంటలవరకు.

డివిజనల్ పే-మాస్టర్, గుంతకల్లు, వారికి బయానా సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేదీ } 1958 జూలై 4 వ తేదీ శుక్రవారం సా॥ 4 గం॥ల వరకు.

కావలసిన యితర వివరములకు టెండరు ఫారములు చూడవలసినది.

టెండరు ఫారములు యితరులకు మార్చగూడదు.

యే పరిస్థితులలోను టెండరు ఫారములకై చెల్లించిన డబ్బు తిరుగజమరాదు

భారత రైల్వేలకు వాగనుల సప్లయి

దేశీయ కంపెనీలకు రు. 422 లక్షల ఆర్డరు

న్యూఢిల్లీ, జూన్ 3: భారత రైల్వేలకు 20 టన్నుల ప్రమాణం గల 2600 బ్రాడ్ గేజ్ వర్కాల జోళ్ళ సప్లయికి ఒక జపాన్ కంపెనీకి ఆర్డరు యిచ్చారు. ఈ కంట్రాక్టు విలువ దాదాపు రు. 62 లక్షలు వుంటుంది.

రెండు కలకత్తా కంపెనీలకు, ఒక బొంబాయి కంపెనీకి గుడ్సు వాగనుల సప్లయికి ఆర్డరు లభించింది. ఒక కలకత్తా కంపెనీకి 1300 బ్రాడ్ గేజ్, మీటరు గేజ్ వాగనుల సప్లయికి మరొక కలకత్తా కంపెనీకి 1250 వాగనుల సప్లయికి ఆర్డర్లు ఇచ్చారు. బొంబాయి కంపెనీకి 675 బ్రాడ్ గేజ్ వాగనుల సరఫరాకు ఆర్డరు లభించింది. మొత్తం ఈ మూడు కంపెనీలకు లభించిన ఆర్డరు విలువ రు. 422 లక్షలు వుంటుంది.

వైమానికులుగా చేరడానికి ప్రోత్సాహం

న్యూఢిల్లీ, మే 31: విమానం ఎక్కాలన్నా, నడపడం నేర్చుకోవాలన్నా ఇదివరకు డబ్బున్నవారికి అవకాశం. కాని ఇప్పుడు తగిన అర్హతలు గల యువకులయితే సహాయ వైమానిక దళములో చేరవచ్చు. శిక్షణకోసం ఎంతోమంది దరఖాస్తులు పెట్టుతున్నారు. కాని విదు దళాలుమాత్రమే ఏర్పాటైనాయి. అవసర పరిస్థితులలో ఈ శిక్షణ పొందిన యువకులు వైమానికులుగా ఉపయోగపడతారు. వాణిజ్యంకూడా విస్తరిస్తున్నందున ఆ రంగంలో కూడా ఎక్కువమంది వైమానికులు కావలసి వున్నది. 1954 లో మొదటిదళం తయారైనది. ఈ ఘనత రాజధానికెదక్కింది. మరో నెల్లాళ్ళకు బొంబాయిదళి ఏర్పడి నయింది. 1956 లో మద్రాసు, బెంగుళూరు దళాలు వచ్చినవి. ఐదవ దళం ఈ ఏడాది అలహాబాదులో ఏర్పాటయినది, ప్రతి నగరానికి, పెద్ద పట్టణానికి ఒక దళం ఏర్పరచడం అసలు లక్ష్యం. పాడలే దీనిని నిర్వహిస్తారు.

చామరాజ్ స్టేషన్‌లో రైలుప్రమాదం

ఉద్యోగుల లోపం కారణమని నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 3: పశ్చిమ రైల్వే మండలంలోని చామరాజ్ స్టేషన్‌లో మే 31 వ తేదిని కిర్తి ఎక్స్‌ప్రెస్ బండి ప్రమాదానికి గురిఅయినది. రైలుబండ్ల రాకపోకల విషయంలో అనుసరించవలసిన పద్ధతిని రైల్వేఉద్యోగులు ఉల్లంఘించిన కారణంచేత ఆ ప్రమాదం సంభవించినదని దానినిగురించి దర్యాప్తు చేసిన ప్రభుత్వ రైల్వేల ఇన్‌స్పెక్టరు (బొంబాయి) నిర్ణయించారు. ప్రభుత్వానికి సమర్పించిన తొలిని వేదికలో ఆయన పైవిధంగా తెలియజేశారు.

ఆప్రమాదంలో 31 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. 48 మందికి గాయాలు తగిలినవి. వారిలో 27 మందికి మోపైన గాయాలుతగిలినవి.

గ్రామాలకు ప్రణాళికలు

ప్రభుత్వం రూపొందించలేదని నెహ్రూ భావం

న్యూఢిల్లీ, జూన్ 4: గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించవలసినదని ప్రభుత్వానికి లేదన్న శ్రీ వినోబాభావే భావంతో నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఏకీభవించారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం ప్రభుత్వంగాని, ప్రభుత్వాధీన సంస్థల ద్వారాగాని సమగ్రమైన ప్రణాళిక తయారు కాదనే తను విశ్వసిస్తున్నారు. ప్రణాళిక సమర్థవంతమను, విస్తృతమ అయినదిగా ఉండాలంటే, ప్రజలను కూడగట్టవలసి రావాలన్నారు. ఈ విషయంలో శ్రీ భావేతో తాను ఏకీభవిస్తున్నట్లు చెప్పారు.

"ప్రణాళిక గ్రామస్థాయిలో అమలు జరగాలంటే, అది పైనుంచి కర్రపెత్తందారుల ద్వారా సాధ్యంకాదు; ఈ పెత్తందార్లను నిర్మూలించి లాభం లేదు. ప్రపంచం అంతా ఈ పెత్తందార్లమయం అయిపోయింది. ఐతే, దాన్ని యథేచ్ఛగా తదలితే, ప్రమాదం కలుగుతుంది. ప్రజలతో కలిసి మెలిసి పనిచేస్తే ఎంతైనా లాభం ఉంటుంది." అన్నారాయన.

హెరా-చిమిజా కు భారత బాలల బహూకరణ

న్యూఢిల్లీ, జూన్ 3: టోకో హోచిమిన్‌కు ఆయన భారతదేశ పర్యటన చిత్రాల సంపుటిని భారత బాలలు బహుమతిగా ఇచ్చారు.

ఈ చిత్రాలసంపుటిని జాతీయక్రమశిక్షణ పథకం పంచాలకుడు శ్రీ జె. కె. భాన్సాలి తిరపున కుమారి కాల్ భారత దేశంలోని వియత్నాం రిపబ్లిక్ ప్రతినిధికి అందజేశారు.

తాడేపల్లిగూడెం, జూన్ 1: ఈ తాలూకా కాంగ్రెసు సంఘానికి శ్రీ వెలగల దానిరెడ్డి పోటీలేకుండా ఎన్నికయ్యారని ఎన్నికాధికారి శ్రీ వేగేశన రామరాజు ప్రకటించారు. (వ్య. మి.)

అస్సాం సచివాలయానికి అగ్గిపెట్టె ప్రయత్నం

పోలీసులచేసచివాలయంఉద్యోగినిర్బంధం

షిలాంగ్, జూన్ 4: అస్సాం సచివాలయం ఉద్యోగి ఒకరు మూడు అంతస్తుల సచివాలయం భవనానికి నిప్పుపెట్టే ప్రయత్నంతో కాపలావారికి చిక్కిపోయినట్లు పోలీసులు తెలియజేశారు.

నాలుగవతరగతి ఉద్యోగి ఒకరు ప్రధానమైన (ప్రభుత్వసచివాలయాలు వున్న కొయ్యబీరువాపైన కిరసనాయిల్ పోసి నిప్పు అంటించ పోతూవుండగా కాపలావున్న పోలీసుఉద్యోగి వానిని పట్టుకున్నాడు.

ఈ సచివాలయ భవనాన్ని తగలబెట్టానికి గతంలో అయిదుసార్లు ప్రయత్నం జరిగింది. సచివాలయం ప్రవేశానికి అనుమతిపత్రాలు జారీచేసి, దీనిని కట్టుదిట్టం చేయటమే గాక భద్రతా చర్యలను ఎక్కువచేశారు.

జమ్మూలో బాంబు ప్రేలుళ్లు

జమ్మూ, జూన్ 4: జమ్మూ రాష్ట్రంలో మంచివారంలోఅయిదు బాంబు ప్రేలుళ్ళు సంభవించాయి.

మండీలో రెండు, సతోలాలింక్ రోడ్‌దగర బాంబులు ప్రేలాయి. ఇది పాకిస్తాన్ విద్రోహులచర్య అనే భావిస్తున్నారు. ప్రాణనష్టం జరిగినట్లు తెలియలేదు.

బీహారులో వడదెబ్బకు వంద మంది మరణం

పాట్నా, జూన్, 4: బీహారులో వడదెబ్బకు చనిపోయిన వారి సంఖ్య వందకు పెరిగినట్లు తెలిసింది.

విడుపు లేకుండా రెండు వారాలుగా వడగాలివీస్తోంది. గ్రామాలమండి మనుష్యులు, పశువులు చనిపోతున్నట్లు నీటిఎద్దడి ఎక్కువగావున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

ఇంతవరకు జిల్లాలవారీగా: గయలో 21, సంతాల్ పరగణాలు 20, భాగల్పూర్ 17, పలమూ 9, దర్భాంగ 9, కిరణ్ 5, హజారీబాగ్ 5, మాంఘీర్ 3 ముజఫర్ పూర్ 2, పాట్నా 4, పూర్ణియాలో 6 గురు చనిపోయారు. పశ్చిమబెంగాలులో మూడుపంతుల కావులలో నీరు ఇంకిపోయినందున జనం చాలా దూరం నుంచి నీరు తెచ్చుకోవలసి వస్తున్నది.

తిరుచిరాపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం

తిరుచిరాపల్లి, జూన్ 4: ఉడయార్ పాలయం తాలూకాలోని వెలివియూరం గ్రామంలో నిన్న అగ్నిప్రమాదం సంభవించి 75 ఇళ్లు, 9 బస్తాల ఆహార ధాన్యాలు, 9 వందల రూపాయల కరెన్సీనోట్లు తగులబడిపోయాయి. పొయ్యి నుండి నిప్పురవ్వ పడి అగ్నిప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది. మొత్తం నష్టం రు 80 వేల వరకు వుండి వచ్చని అంచనా వేస్తున్నారు.

కలకత్తాలో స్త్రీల ప్రదర్శన

ఆహార ధరలపట్ల నిరసన

కలకత్తా, జూన్ 4: సుమారు రెండు వేలమంది గృహిణులను ఇవాళ పాయంత్రం ప్రదర్శనంగా శాసనసభా ముఖంగా వస్తుండగా ఆడపోలీసులు వారిని అటకాయించారు.

ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగినందున తమబాధలను శాసనసభా సభ్యులదృష్టికి, ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చే నిమిత్తం కలకత్తాలోని 14 మహిళా సంఘాలుకలిసి ఈ ప్రదర్శనను ఏర్పాటుచేశాయి.

ఎండమండుతూ వుండగా ఈ ప్రదర్శకురాండ్రు కేంద్ర కలకత్తాలోని వెలింగ్టన్ చౌకులో సమావేశమై సభ జరిపి శాసనసభివైపుకు బయలుదేరారు. మెదానం సమీపంలో ఆడపోలీసుల చుట్టుముట్టగా పెద్ద పోలీసు బలగం ప్రదర్శకురాండ్రను అటకాయించారు.

కమ్యూనిస్టు బృందం ఉపనాయకురాలు శ్రీమతి మణికుంతలేకొల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్‌ని కలుసుకొని ప్రదర్శకుల తిరపున ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

తమపుద్యమాన్ని బలపరుస్తామని హామీఇవ్వ అనేకమంది వామపక్ష శాసనసభా సభ్యులు చెప్పినతరువాత ప్రదర్శకులు ప్రశాంతంగా వెళ్ళిపోయారు.

శ్రీమతి రేణుచక్రవర్తి శ్రీమతి మణికుంతలేసేన్ నాయకత్వమున ప్రదర్శకులు సుభోధ్ మల్లిక్ చౌకు నుండి డాక్టరు బి. సి. రాయి ఇంటివరకువచ్చారనీ అప్పుడు కొందరిచేతుల్లో రెవన్ పంచులుకూడా వున్నాయని పి. టి. ఐ. వ్రాస్తున్నది. పథిలో ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసుకూడా మాట్లాడారు.

ముఖ్యమంత్రి ప్రదర్శకుల తిరపున సమర్పించిన విజ్ఞప్తిని స్వీకరించి జూన్ 13 లేదిన ఒకరాయబారవరములకులను కు పేందుకు అంగీకరించారు.

అమ్రుకా కాలవ తూర్పుకట్ట తగాదా

ప్రస్తుతానికి తారు పంజాబ్‌క్రిందనే వుంటుంది

ఫజిల్కా, జూన్ 4: తగాదాలో వున్న అమ్రుకా కాలవ తూర్పు కట్ట ప్రస్తుతానికి భారత్ పంజాబ్ పాయుధ పోలీసుక్రిందనే వుంటుంది.

భారత్ పంజాబ్ పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ భగవాన్‌సింగ్ నాళా, పాకిస్తాన్ సరిహద్దు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ అల్లాహ్ ఇవాళ్ సులేమాన్కీ హేగ్ వద్ద సమావేశమై ఉభయులు పై ఏర్పాటును అంగీకరించారు. సమావేశం నాలుగన్నర గంటలు జరిగింది.

భారత్ పాకిస్తాన్ పాయుధ పోలీసులు పడిమర కట్టకు పందగజాల దూరంగా వుండాలనికూడా నిర్ణయమైంది.

పాకిస్తాన్ అధికారులు ఇవాళ ఉదయం పాక్ సరిహద్దుల్లో పాకిస్తాన్ పాయుధ పోలీసుదళానికి చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టరును, ఒక అసిస్టెంటు ఇన్‌స్పెక్టరును, 12 గురు జవాన్‌లను పదిలేశారు.

పంజాబ్ పాయుధ దళంపై జరిగిన పాకిస్తాన్ అత్యాచారమునకు, అసమ్మతి బాధితులకు మానుభూతి తెలియజేసేందుకు గాను ఫజిల్కా పట్టణంలో ఇవాళ హర్తాల్ జరిగింది.

పాకిస్తాన్ సరిహద్దు పోలీసులు నిన్న జరిపిన కాల్పులలో ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, 6 గురు పోలీసు జవానులు చనిపోయారు.

పాకిస్తానీయులు ఎత్తుకొని పోయిన 15 గురు సరిహద్దు పోలీసులు ఒక అసిస్టెంటు సబ్ ఇన్‌స్పెక్టరు 13 గురుపోలీసు జవాన్‌లను తిరిగి ఇచ్చేసినట్లు అధికారత్వా ప్రకటించారు.

జూన్ 3 వ తేదిన పశ్చిమ పాకిస్తాన్‌లో ని పంజాబ్ పాయుధ పోలీసు కేంద్రానికి బాలుసుకుందల గ్రామంలోని ఆత్రు కాకైనరు కాలవద్ద భారత్, పాకిస్తాన్ ఉద్యోగుల సమావేశం జరుగుతూ వుండగా ఫిరాల్పూర్ (పాకిస్తాన్) పాయుధ పోలీసుదళం తుపాకులు కాల్చిన ఫలితంగా ఏడుగురు చనిపోయారు.

పాకిస్తాన్ సరిహద్దునుండి నిష్కారణంగా ప్రారంభించిన కాల్పులకు భారత్ పోలీసులు సమాధానంగా కాల్పులు సాగించారు. ఉదయం 10-30 లకు ప్రారంభించిన కాల్పులు, సాయంత్రం 6-30 వరకు సాగాయి. పాకిస్తాన్ పోలీసులు ఈ వ్యవధిలో వాలుగు వేల వరసలు కాల్చినట్లు తెలుస్తోంది ఇప్పుడు ఫజిల్కా మామూలు స్థితికి వచ్చినట్లు తెలుస్తోంది.

సులేమాన్కీకి పండ్రెండు మైళ్లలో వున్న అమ్రుకా పంట కాలవ దగ్గిర కొంత సలాన్ని స్వాధీనంచేసుకోవాలని పాకిస్తాన్ పాయుధదళం ప్రయత్నించటంతో పేచీ ప్రారంభమైంది. సులేమాన్కీ హెడ్ వర్క్సు భారతి అధీనంలో వుంది.

కాల్పులు ప్రారంభమైన తరువాత సరిహద్దు పోలీసు ఉద్యోగులు సమావేశమై పోరాటం విరమణకు విజ్ఞప్తి యించారు.

భారత పాకిస్తాన్‌ల ఫెడరేషన్ వార్త

నిరాధారమని శ్రీ సి. సి. దేశాయ్

కలకత్తా, జూన్ 4: భారతి, పాకిస్తాన్‌ల సమాఖ్యను ఏర్పాటు చేద్దామని రహస్యంగా మంతనాలు సాగుతున్నాయని జాతీయ అవామీపార్టీ కార్యదర్శి శ్రీ మహ్ముద్‌ఉల్ హక్ ఉస్మాని చేసిన ప్రకటనను పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్ శ్రీ సి. సి. దేశాయ్ నేడు ఖండించారు. రహస్యంగా అటువంటి మంతనాలు సాగుతున్నట్లు తనకు తెలియదు అన్నారు.

శ్రీ దేశాయ్ ఢాక్కానుంచి కలకత్తాకు నేడు వచ్చారు. ఈ సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెడతారు. ఢిల్లీలో ప్రధాన మంత్రితోను, విదేశాంగశాఖ ఉద్యోగులతోను మాట్లాడుతారు. భారతదేశం పరిహద్దుల్లో పాకిస్తానీ కాల్పులు, ప్రయాణ పత్రాల కార్యాలయాలను మూసివేయడం మొదలైన విషయాలనుగూర్చి ఈ మాటలు సాగుతాయని తెలుస్తోంది.

ఆగారాలలోవున్న పాకిస్తాన్ "విసా" కార్యాలయం మూసివేతవల్ల భారత దేశంగూడా కొన్ని "విసా" కార్యాలయాలను మూసివేయవలసి వస్తోంది.

ఈ మాటలు ముగించి శ్రీ దేశాయ్ ముందు లాహోరుకుపోయి, అక్కడి నుంచి కరాచీకి పోతారు. లాహోరులోవున్న డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయాన్ని మూసివేస్తున్నారు. కరాచీలో, హైకమిషనర్ పదవి శ్రీ దేశాయ్, శ్రీ రాజేశ్వర దయాల్‌కు అప్పగించి, తిరిగి దేశం చేరుతుంటారు.

భారత పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం

పాకిస్తాన్ మాజీ ప్రధాని ప్రకటన

లాహోరు, జూన్ 4: కాశ్మీర్ విషయంలోను, పంజాబు పంటకాల్వల విషయంలో భారతదేశం పాకిస్తాన్‌పట్ల విరోధ వైఖరిని వహించి, పాకిస్తాన్‌ను చుట్టుముట్టాలని, ఆర్థికంగా సతమతపెట్టి వెయ్యాలని చూస్తోందని, భారతదేశం గనుక తన ఈ విధానాలను మార్చుకోని పక్షంలో తాను అన్నట్లు ఈ రెండు దేశాలమధ్య యుద్ధం తప్పదని పాకిస్తాన్ మాజీ ప్రధాన మంత్రులలో ఒకరైన చౌదరీ మహమ్మదాలీ నేడు లాహోరులో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

కాశ్మీర్ సమస్యకు, పంటకాల్వల సమస్యకు సన్నిహిత సంబంధం వున్నదని, వీటిల్లో పంటకాల్వల సమస్య పాకిస్తాన్ ఉనికికే పెద్ద సమస్య అయిపోయిందని చౌదరీ మహమ్మదాలీ చెప్పారు.

కాశ్మీర్‌లో భారతదేశం కాలయాపనచేస్తూ, తన అధికారాన్ని బలపరుచుకుంటున్నదని, పంటకాల్వల విషయంలో గూడా అట్లానే పోగనిస్తే, ఇంకో రెండు మూడు ఏండ్లలో పరిస్థితులు విషమించి, వ్యవహారం చేయిదాటిపోయేవరకు వచ్చేస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ మహమ్మదాలీ ఇంకో మహావిషయాన్నిగూడా బయటపెట్టారు. 1910 లో భారతి ప్రధాన మంత్రి పాకిస్తాన్ మీద యుద్ధాన్ని ప్రకటించేందుకు గాను ఆలోచనలు చేశారని ఈయన అంటున్నారు. "అప్పుడు భారతదేశం దగ్గర తగినంత సైన్యం లేదు. ఆ సంగతిని ఆదేశం సేనలు తమ ప్రధానమంత్రికి తెలియజేశారు. అప్పుడు శ్రీ నెహ్రూ ఆగారు" అని శ్రీ మహమ్మదాలీ అన్నారు.

భారత ప్రధానిని గూర్చి మాట్లాడుతూ శ్రీ మహమ్మదాలీ ఇల్లాఅన్నారు: తనవిజిగీషు తీవ్రం చెలుగుతుంది అనుకుని శ్రీ నెహ్రూ భావిస్తూవున్న పక్షంలో ఆయన త్రికంఠ స్వరంలో వుంటున్నాడని మనం అనవలసి వుంటుంది. శ్రీ నెహ్రూ భారత సామ్రాజ్యాన్ని కట్టాలని చూస్తున్నాడు. విశోరియా కాలం నాటి బ్రిటిష్ సామ్రాజ్యవాది పద్ధతులను అనుసరిస్తున్నాడు.

గులాం అబ్బాస్ బెదిరింపులు

బక్షీ హెచ్చరిక: ఇబ్రహీం ఖండన

శ్రీనగర్, జూన్ 4: కాశ్మీర్ యుద్ధ విరమణ సరిహద్దును దాటి, 2 లక్షలమంది వాలంటీర్లతో భారతదేశంలో ప్రవేశిస్తామంటూ శ్రీ చౌధురీ గులాం అబ్బాస్ చేసిన ప్రకటనను గూర్చి కాశ్మీర్ ముఖ్యమంత్రి బక్షీ గులాం అహమ్మద్ ఒక ప్రకటన, ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు సర్దార్ ఇబ్రహీం ఇంకో ప్రకటనచేశారు.

శ్రీ గులాం అబ్బాస్ బెదిరింపుల వంటి బెదిరింపులను కాశ్మీరీలు ఎవ్వరూ సహించరని, శ్రీ అబ్బాస్ అటువంటి పిచ్చిపనే చేస్తే, గట్టి జవాబు చెప్పడానికి కాశ్మీర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ, ఈ విషయంలో అంతా నిశ్చింతగా వుండవచ్చునని శ్రీ బక్షీ విశదం చేశారు. ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలో ప్రజలు పడుతున్న అవస్థలు మహాఘోరంగా వున్నాయని, అందువల్ల వారే, భారతదేశంలోకి వచ్చి ఎట్లా పడితామా అని ఆలోచిస్తున్నారని గూడా కాశ్మీర్ ముఖ్యమంత్రి చెప్పారు.

ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు సర్దార్ ఇబ్రహీం శ్రీ అబ్బాస్ ఈ బెదిరింపును "రాజకీయమైన స్టంటు క్రింద వర్ణించారు." కాశ్మీర్‌లో యుద్ధ విరమణ సరిహద్దును దాటడం అనేపిచ్చిపని ఎప్పుడూ జరగదు" అన్నారు.

"ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని ఈ విధంగా ఏదోచేసి, శ్రీ అబ్బాస్ తిరిగిఅధికారంలోకి రావాలని చేస్తున్న ఎత్తుల్లో ఇదొకటి. నిజంగా శ్రీ అబ్బాస్ అంటున్నపనే జరిగితే, పాకిస్తాన్, కాశ్మీర్ గూడా వారిసం అయిపోతాయి" అన్నారు.

ట్యూనీషియా ఫిర్యాదుపై మండలి చర్చ వాయిదా

న్యూయార్క్, జూన్ 4: ఫ్రాన్సు పై ట్యునీషియా చేసిన ఫిర్యాదుపై చర్చను భద్రతా మండలి నేడు ఈనెల 18 వ తేదీవరకూ వాయిదా వేసింది. ఫ్రెంచి, ట్యునీషియా ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరపడానికి వీలుగా ఈ చర్చను వాయిదా వేయాలని ఫ్రెంచి ప్రతినిధి జార్జి పికాట్ కోరారు. ఈ సందర్భంలో ట్యునీషియా, మొరాకోలకు ఫ్రాన్సు ప్రధాని జనరల్ డిగాలీ పంపిన సందేశాన్ని పేర్కొన్నారు.

పొత్తంగిలో 300 ఇండ్లు దగ్ధం

పోంపేట, జూన్ 5: పొత్తంగి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 300 ఇండ్లు దగ్ధమైనవి. ఆస్తినష్టం సుమారు రు 3 లక్షలుంటుందని ప్రభుత్వం, ఉద్యోగులు, వెంటనే సహాయపడాలని శ్రీగన్ని పద్మనాభరావు విజ్ఞప్తిచేస్తున్నారు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్, మదరాసు-17.

బాగా అదా! ఒకే ఒకసారి తోముకుంటే
కాల్గేట్ డెంటల్ క్రీమ్
85% వంతుల వరకు



దంతక్షయం
దుర్గంధం
కలిగించే
క్రిములను
తొలిగిస్తుంది

ఇండియాలో విశేషంగా అమ్ముకమౌతున్న టూత్‌పేస్టు!
ఎకానమి సైజు కొనండి— అడాదేనుకొండి!



కాల్గేట్ ఒక్కటే ఈమూడింటినీ చేస్తుంది!
పండ్లను పరిశుభ్రంచేస్తూనే దుర్గంధాన్ని నివారించి, దంతక్షయాన్ని నిరోధిస్తుంది!

సత్ఫలితాలకు సర్వదా వాడండి
కాల్గేట్ టూత్ బ్రష్

పుష్పమువలె మనోహరముగాను
హాయిగా నుండుడు

టాటావారి
హమామ్
టాయిలెట్ సబ్బును వాడుడు

ది టాటా ఆయిల్ మిల్స్ క

ప్రజావసరాల విషయంలో పార్టీ రాజకీయాలు ఉండవు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీ

విజయవరం, జూన్ 4: "పార్టీల సిద్ధాంతాలలో ఎన్ని అభిప్రాయ భేదాలున్నా పార్టీలనిటికి గమ్యస్థానమూ ప్రజాశ్రేయస్సే. ప్రజల అవసరాల విషయంలో పార్టీ విభేదాలు ఎన్నడూ ఉండవని చెప్పగలను." అని గంగచోళపెంట గ్రామంలో కిందటి నెల 29 న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి గౌరవార్థం ఈ ప్రాంత సోషలిస్టు శాసన సభ్యుడు సభను ఏర్పాటు చేశారు. శ్రీ అల్లూరయ్య నాయుడు అధ్యక్షత వహించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పీడితల రంగారెడ్డి కూడా సభకు వచ్చారు. ముఖ్యమంత్రికీ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడికీ సోషలిస్టు శాసన సభ్యుడు శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు స్వాగతం చెప్పారు.

విజయనగరం, సాలూరు రైతుల తరఫున శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు. పంపాపతి నదిపై ఆంధ్రవద్ద రిజర్వాయరు నిర్మించవలసినదిగానూ, గోస్తనీ నదికి తాటిపూటివద్ద రిజర్వాయరు నిర్మించవలసినదిగానూ, పోలావరికి నెలిమర్లవద్ద ఆనకట్ట కట్టించవలసినదిగానూ, గజపతినగరాన్ని ప్రత్యేక తాలూకాగా రూపొందించవలసినదిగానూ వినతిపత్రంలో కోరారు.

సిద్ధాంతాలు వేరైనా రాజకీయ పార్టీలన్నింటి లక్ష్యమూ ప్రజాశ్రేయస్సేనని అందుకు పోరాటం అవరోధం కాజాలదని ముఖ్యమంత్రి తన సమాధానంలో వివరించారు. శ్రీ పద్మనాభరాజు వందన సమర్పణ చేశారు.

గజపతినగరంలో

గజపతి నగరంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి పంచాయతీపోర్టు తరఫున వినతిపత్రం సమర్పించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పీడితల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రికి సన్మానపత్రాన్ని పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎల్. వి. గంగరాజు సమర్పించారు. శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి పద్యాలు చదివారు. గజపతి నగరం ప్రధాన కేంద్రంగా తాలూకాను ఏర్పాటు చేయవలసినదిగానూ, ఈ ప్రాంతంలో బస్సులను నడపడానికి ఇంకా ఎక్కువగా అనుమతులు ఇప్పించవలసినదిగానూ, విద్యుచ్ఛక్తి సప్లయి చేయించవలసినదిగానూ విన్నవపత్రంలో కోరారు.

ముఖ్యమంత్రి ఇట్లా చెప్పారు: "మీ ప్రాంతంలోని ప్రజల సమస్య లేమిటో ఇంతవరకూ నాకు తెలియదు. మీ ప్రాంతంనుంచి ఎన్నికైన శాసన సభ్యులు శాసనసభలోనూ లైటా కాంగ్రెసువారిని విమర్శించడమే తప్ప ప్రజల అవసరాలను నాకు తెలియచెయ్యలేదు.

ఈ పర్యటనలో చాలా విషయాలు నాకు తెలిసినవి. కోరినవన్నింటినీ తీర్చే ఆర్థిక స్తోమతి ప్రభుత్వానికి లేకపోయినా, కొన్నింటినైనా పరిశీలించి పని జరిపించగలమని చెప్పగలను కొత్త బస్సు మార్గాలవిషయంలో ఎవరు దరఖాస్తులు పెటినా అనుమతులు ఇవ్వవలసిందిగా ఉత్తరువులు జారీచేశాము."

ఆ తరువాత శ్రీ ధనరాజాచిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. శ్రీ గంగరాజు వందన సమర్పణ చేశారు.



ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ పోటీలు ఇటీవల హైదరాబాదులో జరిగినాయి. మంత్రి శ్రీ వి. బి. రాజు, ఛాంపియన్‌గా గెలుపొందిన శ్రీ అబుల్ ముటీ, గవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్, పోటీలో రెండవస్థానం తెచ్చుకున్న శ్రీ జగన్నాథం.

బాధిత అగ్నిప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల వస్త్రాలు, పాత్రలు పంచారు.

వెంకటగిరి పల్లెలో అగ్నిప్రమాదం

వృద్ధురాలి మరణం

కడప, జూన్ 5: వెంకటగిరిపల్లెలో నిన్న మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదానికి ఒక 60 పండ్ల వృద్ధురాలు ఆహుతిఅయింది. 70 పూరిగుడిసెలు దగ్ధమైనవి.

నాగిరెడ్డిపల్లి గ్రామస్థులు వెంటనే వచ్చి తగుసహాయం చేశారు. జవాబ్ మహమ్మద్ రహీంతుల్లా ఆ గ్రామం వెళ్లి బాధితులకు రు. 100 పంచారు. (స్వ. వి.)

చక్రాయపాలెంలో 70 ఇండ్లు దగ్ధం

తెనాలి, జూన్ 2: చక్రాయపాలెం గ్రామంలో నిన్న మధ్యాహ్నం ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి 70 పూరిండ్లు, ధాన్యంపురులు, మిరపనుల బస్తాలు, పెసలు మొదలగు ఆహార పదార్థాలు పూర్తిగా తగులబడిపోయినవి. ఇండ్లలోనివారు కట్టు గుడ్డలతో బయటపడారు. దాదాపు 50,000 రూపాయిలవరకు నష్టం సంభవించినదని తెలిసినది. ఇక్కడినుండి అగ్నిమాపక దళంవెళ్ళి మంటలను చల్లార్చారు. (స్వ. వి.)

రాచెరువు రాజుపాలెం వ్యవసాయకూలీలసంఘం

హైదరాబాదు, జూన్ 4: రాచెరువు రాజుపాలెం వ్యవసాయకూలీల సంఘం శ్రీయుతులు పి. వీరాస్వామి, డి. ముసలయ్యగారలు అధ్యక్ష, కార్యదర్శులుగా కార్మికసంఘాల చట్టం ప్రకారం నమోదయింది.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి వసూళ్లబాధ్యత

జిల్లాశాఖల ప్రధానోద్యోగులకు వప్పగించాలని నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 3: జిల్లాలలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి వసూళ్లి బాధ్యత ఆయాశాఖల ప్రధానోద్యోగులకు వప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరులకు చెప్పారు. నేడు సచివాలయంలో జరిగిన వివిధ శాఖల ప్రధానోద్యోగుల సమావేశంలో ఈ నిర్ణయం చేసుకున్నారు. ఉద్యమం బాగా ప్రచారంచేసి ఎక్కువ సేకరించడానికి ఏ చర్యలు తీసుకోవాలోకూడా చర్చించారు.

ప్రస్తుతం కలెక్టర్లు ఈ వసూళ్లకు బాధ్యులుగా ఉన్నారు. కాని ఇందులో ఆచరణరీత్యా కొన్ని లోపాలు కన్పించాయి. అయితే ఉద్యమానికి జిల్లా కలెక్టరు ప్రధాన పర్యవేక్షకులుగా ఉనటారు. ఛీఫ్ ఇంజనీర్లు, వంటి ప్రధానోద్యోగులు తమ క్రింది సిబ్బంది ద్వారా ఈ వసూళ్లను జిల్లాలో జరిపిస్తూనే వుంటారు. ఏశాఖ ఎంతవసూలు చేయాలో కూడా నిర్ణయం జరిగింది.

ఈ పథకం క్రింద రు 9 కోటు వసూలు కావలసి ఉండగా మార్చి ఆఖరుకు రు 5 కోట్లు మాత్రమే వసూలైనది.

ఏడాది పొడవునా వసూళ్ళు జరిపించడానికి పథకాలు రూపొందించామని, ఏడాది చివరలో ఒక్కసారిగా వసూళ్ళకు పూనుకోవాలంటే సిబ్బంది మామూలు పనులకు అంతరాయం కలుగుతుందనీ, మంత్రి వివరించారు. అలస్యంగా మొదలెట్టినప్పటికీ రు 5 కోట్లు వసూలు సామాన్యంగాదని. తూర్పుగోదావరి, గుంటూరు, నెల్లూరు, జిల్లాలకు ఇంకా ఎక్కువ ఇవ్వగలిగే అవకాశాలు లేకపోలేదని అన్నారు.

మహానుభావుల ప్రతులద్వారా సేకరణకు పూనుకోవాలని కేంద్ర ఆర్థికశాఖ చేస్తున్న ఆలోచన ప్రయత్నించదగినదేనని మంత్రి సూచించారు. అయితే ఇందులో జాగ్రత్త స్వభావం లేకపోలేదని, ఉన్నకూడా పెట్టుబడిని కొల్పోయే అవకాశాలుకలవు గాబట్టి మంచిదేనని చెప్పారు. పథకం వివరాలు ఇంకా రూపొందించాల్సి వున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం పూర్వకంగా ఇంకా చేరలేదన్నారు.

శాసనసభనుంచి ఎగువసభకు కాంగ్రెసు అభ్యర్థులు

హైదరాబాదు, జూన్ 4: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం శ్రీ పీడితల రంగారెడ్డి అధ్యక్షతన ఇవాళ్ళ సమావేశమై రాష్ట్ర శాసనసభనుంచి ఎగువ సభకు కాంగ్రెసు అభ్యర్థులుగా నిలబెటదలచిన అభ్యర్థుల ఖరారు జాబితాను తయారుచేసింది. ఈ జాబితాను కేంద్ర కాంగ్రెసు ఎన్నికల సంఘానికి పంపిస్తారని తెలుస్తోంది. ఇవాళ్టి సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హాజరైనారు. ప్రత్యేక కాంక్షనితులుగా సమావేశానికి హాజరైన వారిలో రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుకూడా ఉన్నారు.

రాష్ట్ర ఎగువ సభకు 31 మంది శాసనసభ్యులు ఎన్నుకోవలసి ఉన్నది. శాసనసభా కార్యదర్శి కార్యాలయం పనిచేసే వేళల్లో జూన్ 11 వ తేదీ ఉదయంలోగా అభ్యర్థిత్వ ఇత్తలను తీసుకోవాలి. జూన్ 12 మధ్యాహ్నం మూడింటి దాకాకూడా అభ్యర్థిత్వ పత్రాలను ఇస్తారు.

ఎగువసభకు శాసనసభనుంచి కమ్యూనిస్టులపోటీ

హైదరాబాదు, జూన్ 4: రాష్ట్ర శాసనసభనుంచి ఎగువ సభకు ఎన్నికకావలసిన 31 స్థానాలలో పాలుగింటికి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను నిలబెడుతుంది. ప్రియుతులు ఆరుట లక్ష్మీనరసింహారెడ్డి, గుంటూరు భాపనయ్య, పదాశివన్, మక్దుమ్ మొహి ఉద్దీన్ గారలను ఎగువసభకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులుగా నిర్ణయించారు. రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ శాసన సభ్యులు 40 మంది ఉన్నారు.

ఎగువసభకు ఎన్నికలు

కార్యక్రమంవివరాలు

హైదరాబాదు, జూన్ 4. రాష్ట్ర ఎగువసభకు శాసనసభనుంచి జరిగే ఎన్నికలకు ఈరోజున కార్యక్రమాన్ని నిర్ణయించారు.

శాసనసభ కార్యదర్శివద్ద, ఆకార్యాలయం పనిచేసే వేళలో ఈనెల 12 వ తేదీలోగా అభ్యర్థిత్వ పత్రాలను దాఖలు చేయాలి. అభ్యర్థిత్వ పత్రాల పరిశీలన జూన్ 14 అభ్యర్థిత్వపత్రాల ఉపసంహరణకు తుది గడువు జూన్ 17. ఎన్నిక జూన్ 26ఉదయం తొమ్మిది సాయంకాలం అయిదూ మధ్య జరుగుతుంది.

శ్రీ జగదీష్‌గురుకుల విద్యాలయం (Regd)
గవర్నగు పేట విజయవాడ-2.
S.S.L.C. మెట్రిక్, సీనియర్, జూనియర్ ప్రైమరీ తరగతులు, సంగీతం, నృత్యం, etc.
Passగ్యారంటీ. బాలికలకుప్రత్యేకతరగతులు

నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
ఆంధ్రప్రదేశ్

పనిపేరు:- నాగార్జునసాగర్ పడికాలువకు మై. 6-5-220 అ. వద్ద 'ఎ' క్లాసు వంతెన కట్టుట.

పైన ఉదహరించిన పనికి గాను సీలువేసిన టెండరు ది 10-7-58 తేదీ సాయంత్రం 4 గం. వరకు శ్రీ నాగార్జునసాగర్ పడికాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే విజయపురిసౌత్ (నలగొండతాలూకా) ఆఫీసుయందు తీసుకొనుటకుగాను పాడిగింపబడినది.

(2) టెండరు ఫారములకు దరఖాస్తు 18-5-58 నుండి 20-6-58 వరకు పొడిగింపబడినది.

(3) టెండరు ఫారములకు ది 1-7-58 తారీఖు తరువాత సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసు (విజయపురిసౌత్ నల్లగొండ జిల్లా)లో ఇవ్వబడును.

(సం) ఎం. ఏ. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు.

మచిలీపట్నం మునిసిపాలిటీ.

టెండరు నోటీసు

నిర్ణయించిన ఫారములలో క్రిందతెలిపిన పనులకు సీలువేసిన, టెండర్లు, పనుల పంతికముచేసినవారికి, 16-6-1958 తేదీన గాని, అంతకుముందుగాని సాయంత్రం 4 గంటలకు సమర్పించవలెను. టెండర్లు కమీషనరుచేగాని, లేక వారు నియోగించిన మరియొకరిచేగాని అదేరోజున 4-30 గంటలకు మునిసిపల్ ఆఫీసులో తెరవబడును. టెండర్లను స్వీకరించుటకుగాని, లేక, వాటిలో కొన్నిటిని లేక అన్నిటినీ ఏకారణం తెలుపకుండానే నిరాకరించుటకు కౌన్సిలుకు అధికారముగలదు. 14-6-58 వగాని, లేక అంతకుముందుగాని సాయంత్రం 4 గంటలవరకు, ప్రతి అయిటమునకు ఎదురుగా చూపబడిన మొత్తమును, మునిసిపల్ ట్రెజరీలో చెల్లించినమీదట టెండరు ఫారములు లభించును. కంట్రాక్టు డాక్యుమెంట్లు, మునిసిపల్ ఇంజనీర్ (సివిల్) వారి ఆఫీసులో ఆఫీసువున్న ఏ లోపలైనను, పనిచేయుగంటలలో చూడవచ్చును.

క్రమ సం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం.	టెండరు డిపాజిటు.	టెండరు డాక్యుమెంటు ఖరీదు.
1.	సేమవల్ కాలేజీరోడ్డు ప్రక్కగావున్న కంపౌండు గ్రౌండులో, ఒక గది, ఒక వరండాతో ఆర్. సి. రూఫ్ బిల్డింగు కట్టుట.	2250/-	112/-	2.08
2.	వాటర్ వర్కుసుకు దక్షిణపూర్వ దిశగా ఆవరణగోడకట్టుట.	6350/-	318/-	2.08
3.	మునిసిపల్ వాటర్ వర్కుస్ లోని కటడములన్నింటికీ మరమ్మత్తులు చేయుట.	3800/-	190/-	2 08

మచిలీపట్నం, 30-5-58.

జే. మోహనరావు,
మునిసిపల్ కమీషనర్.

ఆబాలగోపాలము చూచి ఆనందిస్తున్న ఉత్తమ చిత్రం.
5 వవారం
శ్రీ కాళీబాబ్ ప్రొడక్షన్స్‌వారి
శ్రీ రామాంజనేయ యుద్ధం
మాబలరోప్పని
సంగీతం జంధ్యాల
కెమెరా PL రాయ్
నృత్యం. వెంపటి
దర్శకత్వం. ఆచార్య
శ్రీకృష్ణా రిలీజ్
H. KRISHNA.

'ఫిలిప్స్' నోవోసోనిక్కు రేడియో
అన్నిటికంటె చాలమంచిది.
"బహు శ్రావ్యమైన ధ్వనితో విశ్వాసగుణముతో పనిచేయుచున్నవి. దేశమంతట పేరుపొందినది. సంవత్సరము గ్యారంటీతో"
PHILIPS
6 వాల్వు బి 3 సి 66 యు 315/-
5 వాల్వు బి 3 సి 66 బి 315/-
86CA 65A
B 6 CA 65 A - 8 వాల్వు రెండు స్పీకర్లుతో రూ. 775/-
వైజాగ్ రేడియో కో., విశాఖపట్టణము-1.

వస్తున్నది!
శ్రీరాజరాజేశ్వరీ పిక్చర్సువారి
శ్రీకృష్ణమాయ
(నారద సంసారం)
నాగేశ్వరరావు. రఘురామయ్య. ఏ.వి.సుబ్బారావు
కుటుంబరావు. రాజనాల. కె.వి.యస్.శర్మ
జమున. మాలతి. సూర్యకళ. సూర్యకాంతం
ఛాయాదేవి.
నటించినారు.
దర్శకుడు. సి.యస్. రావు.
చమియా రిలీజ్.
H. KRISHNA.

3 వవారం
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి
పూరిగుడిసెల్లో నివసించే ప్రతాప్ రాజప్రాసాదంలో విహరించే విక్రమ్ అన్న-తమ్ముడు పాత్రల్లో శివాజీగణేశన్ నటనాచాతుర్యం చూచి ఆనందించండి
వీరప్రతాప్
దర్శకత్వం. టి. ప్రకాశరావు
నవయుగ రిలీజ్
H. KRISHNA.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6-& 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.